జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967



రంగారెడ్డి | గురువారం 8 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 78 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com





# మైహోమ్ జెవెల్‌లో అగ్నిప్రమాదం

## 12వ బ్లాక్ 14వ అంతస్తులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు

## అప్రమత్తమైన సిబ్బంది

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ పరిధిలోని మైహోమ్ జెవెల్ అపార్ట్‌మెంట్‌లో బుధవారం సాయంత్రం అగ్నిప్రమాదం కలకలం రేపింది. మైహోమ్ జెవెల్‌లోని 12 వ బ్లాక్ 14వ అంతస్తులోని ఫ్లాట్ నెంబర్ 1409 లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడున్న నివాసితులు ఆందోళనకు గురయ్యారు. మంటలను గుర్తించిన వెంటనే అపార్ట్‌మెంట్ సిబ్బంది అప్రమత్తమై భవనంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పైప్‌లైన్ వ్యవస్థను వినియోగించారు. సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా అదుపులోకి వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో అక్కడికి చేరుకునే సమయానికి మంటలు దాదాపు పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని మియాపూర్ సీఐ జయరామ్ వెల్లడించారు. అయితే మంటలు ఏ కారణంగా చెలరేగాయి? విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమా? ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే విషయాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిపారు. అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన అగ్నిమాపక వ్యవస్థను సకాలంలో వినియోగించడం వల్ల ప్రమాదం తీవ్రత పెరగకుండా నివారించారని తెలిపారు.

## పార్టీ సిద్ధాంతాలను నమ్మినోళ్లకు

# దక్కని ప్రాధాన్యత..!



- అసంతృప్తితో రగిలిపోతున్న కార్యకర్తలు
- 2017కు ముందున్న కాంగ్రెస్ కార్యకర్తల హామీ ఏమైంది!
- అధికారంలోకి వచ్చామన్న ఆశలు అడియాసలేనా?
- తాండూరు కాంగ్రెస్ కార్యకర్తల గుసగుసలు

# చేవెళ్ల పాలియేటివ్ కేర్‌లో ఇష్టారాజ్యం!



- డాక్టర్ లేదు.. జీతం ఫుల్
- నెలకోసారి ఫిజియోథెరపిస్టు.. నొప్పులతో రోగుల విలవిల
- హోమ్ కేర్ సేవలపైనా ఆరోపణలు.. మెయింటెనెన్స్ నిధులపై అనుమానాలు

- బోడుప్పల్ సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ పర్యవేక్షణపై అనుమానాలు
- ఫిర్యాదులు చేసినా స్పందన లేదంటున్న స్థానికులు
- వివరణ కోసం ఫోన్ చేయగా ఫోన్ ఎత్తని సంబంధిత అధికారులు



# అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ?

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ ఆదేశాల మేరకు పలు ప్రాంతాల్లో కూల్చివేత చర్యలు కొనసాగుతున్నప్పటికీ, బోడుప్పల్ సర్కిల్‌లో మాత్రం అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అదనపు అంతస్తులు,భారీ షెడ్లు, అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాల వల్ల మున్సిపల్ ఆదాయానికి గండి పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగం,చైన్‌మెన్‌లు,ఫీల్డ్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాల్సి ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.



# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**ఏఐటీయూసీ బలపరిచిన ఆర్టీసీ కూటమి సభ్యులను గెలిపించండి**

**టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు. కే చందు యాదవ్ సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** ఆర్టీసీ కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ డిమాండ్ చేశారు.ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో ఏఐటీయూసీ బలపరిచిన ఆర్టీసీ కూటమి సభ్యులకు కార్మికులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.ప్రజా రవాణా వ్యవస్థను కాపాడుతూ ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కార్మికులకు న్యాయమైన వేతనాలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, పీఆర్సీ అమలు, పదోన్నతులు, ఉద్యోగ భద్రత,సిబ్బంది కొరతను నివారించడం, పని భారాన్ని తగ్గించడం వంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి**

ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు మెరుగైన వైద్య భద్రత కల్పించేందుకు ప్రతి కార్మికుడికి రూ.50 లక్షల హాస్పిటల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని టి. రామకృష్ణ కోరారు.అలాగే ఆర్టీసీ కార్మికుల పిల్లల ఉన్నత విద్యకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించే విధంగా ప్రత్యేక విద్యా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రతి ఆర్టీసీ కార్మికుడికి సొంత ఇంటి సౌకర్యం కల్పించే విధంగా గృహ పథకాన్ని అమలు చేయాలని కోరారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమం, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు.కార్మికుల సమస్యలను యాజమాన్యం, ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించడంతో పాటు అవసరమైనప్పుడు సంఘటిత పోరాటాలను నిర్వహించే విధంగా కార్మిక సంఘాలు బలంగా ఉండాలని ఆయన అన్నారు.ఆర్టీసీ కార్మికుల హక్కులు -- ఉద్యోగ భద్రత -- కుటుంబ సంక్షేమం -- పిల్లల భవిష్యత్తు -- సొంత ఇల్లు -- మెరుగైన వైద్యం కోసం కార్మికులందరూ ఐక్యంగా నిలవాలని, ఏఐటీయూసీ బలపరిచిన ఆర్టీసీ కూటమి సభ్యులకు మద్దతు ఇవ్వాలని టి. రామకృష్ణ విజ్ఞప్తి చేశాను ఈ కార్యక్రమంలో సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి కే చందు యాదవ్ ఏఐటియుసి మండల కార్యదర్శి తుపాకుల రాములు డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి ఎస్ కొండలయ్య పాల్గొన్నారు.

## కైసర్ నగర్" అభివృద్ధిలో మరో ముందడుగు కోటి ఇరవై లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**ఒకవైపు శంకుస్థాపలు మరోవైపు పాదయాత్రలతో బిజీబిజీగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి )** 125 – గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. కోటి ఇరవై లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పననే తమ మొదటి ప్రాధాన్యతనని, గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కైసర్ నగర్ లో భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మాణము, వీధి దీపాల ఏర్పాటును చేపట్టడం జరిగింది. కైసర్ నగర్ అభివృద్ధిలో భాగంగా నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో కైసర్ నగర్ లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి అభివృద్ధి పరుస్తామన్నారు.

అనంతరం సాయిబాబా నగర్, మంజూరు నగర్, సాబీర్ నగర్ లలో ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించి ప్రజలకు అందుతున్న వసతులు, చేపట్టవలసిన అభివృద్ధిపై ప్రజలతో ముఖాముఖి నిర్వహించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కైసర్ నగర్ లో

కైసర్ నగర్ లో నిర్వహించిన సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేయగా కాలనీ వాసులు అజయ్ గుప్తా, మసూద్, మామి, నయీముద్దీన్, ఆసిఫ్, శ్రీనివాస్ యాదవ్, ఈశ్వర్ యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొనగా సాయిబాబా నగర్ లో

సాయిబాబా నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర నిర్వహించగా ఎమ్మెల్యే పాటుగా కాలనీ వాసులు సాయిబాబా, బాలరాజు, గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, రాము, లక్ష్మీ, ఝాన్సీ, అంజనమ్మ, రాజా, శేఖర్ తదితరులు పాల్గొనగా సాబేర్ నగర్ లో

సాబేర్ నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర నిర్వహించగా ఎమ్మెల్యే పాటుగా కుర్షీదా ఆపా, ఇబ్రహీం ఖాన్, ఉదయ్ భావన్, మహమ్మద్ ఖాన్, వినోద్, కరీముద్దీన్, ఎండీ.అసన్, పింకీ, రవి, కుర్మయ్య, ఉస్మాన్, యూసుఫ్, ఆసిఫ్, బిందు యాదవ్ తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమంలో ఏఈ కల్యాణ్, వాటర్ వర్క్స్ మేనేజర్ అనూష, విద్యుత్ ఏఈ భార్గవ్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పాలియేటివ్ కేర్‌లో ఇష్టారాజ్యం!

**డాక్టర్ లేడు.. జీతం ఫుల్**

**నెలకోసారి ఫిజియోథెరపిస్టు..**

**నొప్పులతో రోగుల విలవిల**

**హోమ్ కేర్ సేవలపైనా ఆరోపణలు..**

**మెయింటెనెన్స్ నిధులపై అనుమానాలు**



**చేవెళ్ల అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):**చివరి దశలో ఉన్న క్యాన్సర్ బాధితులకు అండగా నిలవాల్సిన పాలియేటివ్ కేర్ కేంద్రం.. సేవల లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యంపై ఆరోపణలతో వార్తల్లోకెక్కింది. వైద్య సేవలు అందించాల్సిన డాక్టర్ విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, అయినా జీతం మాత్రం క్రమం తప్పకుండా అందుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిజియోథెరపిస్టు నెలకోసారి మాత్రమే వస్తున్నారని, రోగుల ఇళ్లకు వెళ్లి అందించాల్సిన హోమ్ కేర్ సేవలు కూడా సక్రమంగా అందడం లేదని రోగుల బంధువులు వాపోతున్నారు. దీనికితోడు కేంద్రం నిర్వహణ, మెయింటెనెన్స్ నిధులు, బిల్లుల వినియోగంపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**డాక్టర్ ఎక్కడ.. జీతం మాత్రం ఫుల్!**

పాలియేటివ్ కేర్ కేంద్రంలో క్యాన్సర్ బాధితులకు నిరంతరం వైద్యుల పర్యవేక్షణ అవసరం. అయితే చేవెళ్లలోని అలనా పాలియేటివ్ కేర్ కేంద్రంలో డాక్టర్ అందుబాటులో ఉండటం లేదని స్థానికులు చెబుతున్నారు. విధులకు సక్రమంగా హాజరు కాకపోయినా జీతం మాత్రం చెల్లింపవుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డాక్టర్ హాజరు రికార్డులు, బయోమెట్రిక్ వివరాలు, జీతాల చెల్లింపులను అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

**నెలకోసారి ఫిజియో.. రోగుల గోస**

క్యాన్సర్ రోగుల నొప్పులు, కదలికల సమస్యలకు ఫిజియోథెరపీ ఎంతో కీలకం. అయితే కేంద్రానికి సంబంధించిన ఫిజియోథెరపిస్టు నెలకోసారి మాత్రమే వచ్చి వెళ్తున్నారని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. అవసరమైన సమయంలో సేవలు అందక రోగులు నొప్పులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై అధికారులు పర్యవేక్షణ పెంచాలని కోరుతున్నారు.

**హోమ్ కేర్ సేవలూ అంతంతే!**

ఇంటివద్ద ఉన్న క్యాన్సర్ బాధితులను క్రమం తప్పకుండా సందర్శించి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాల్సిన హోమ్ కేర్ సేవలు కూడా సక్రమంగా సాగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోగుల ఇళ్లకు సిబ్బంది వెళ్లడం లేదని, దీంతో అవసరమైన వైద్య సహాయం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని బంధువులు చెబుతున్నారు. హోమ్ కేర్ సిబ్బంది పర్యటనలు, రోగుల సందర్శన రికార్డులను అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

**మెయింటెనెన్స్ బిల్లులపై అనుమానాలు**

కేంద్రం నిర్వహణ, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కోసం కేటాయించే నిధుల వినియోగంపైనా స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరవుతున్నా అందుకు తగ్గ స్థాయిలో నిర్వహణ కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. మెయింటెనెన్స్ పనులు, బిల్లులు, చెల్లింపులపై సమగ్ర తనిఖీ నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అంటున్నారు.

**అధికారులు దృష్టి సారించాలి**

క్యాన్సర్ వ్యాధి చివరి దశలో ఉన్న బాధితులకు ఉపశమనం, వైద్య సేవలు, మానసిక భరోసా కల్పించాల్సిన కేంద్రంలో ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా అధికారులు స్పందించి డాక్టర్ హాజరు, జీతాల చెల్లింపులు, ఫిజియోథెరపీ, హోమ్ కేర్ సేవలు, మెయింటెనెన్స్ నిధులు, బిల్లులపై సమగ్ర విచారణ చేపట్టాలని రోగుల బంధువులు, స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలు వాస్తవమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుని.. క్యాన్సర్ బాధితులకు నిరంతరాయంగా మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సీఎంసీ కూల్చివేతల చర్యలు అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు జోన్లలో అనధికార నిర్మాణాలను గుర్తించి,భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించాయి.ఈరోజు చేపట్టిన చర్యల్లో:16 అనధికార నిర్మాణాలు గుర్తింపు,17 కూల్చివేతలు చేపట్టారు.2 నోటీసులు జారీజోన్ల వారీగా కూల్చివేతలు, శేరిలింగంపల్లి జోన్ -- 6,కూకట్‌పల్లి జోన్ -- 4,కుత్బుల్లాపూర్ జోన్ -- 7,మూడు జోన్లలో సీఎంసీ బృందాలు అనధికార నిర్మాణాలపై క్షేత్రస్థాయి తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగిస్తున్నాయి. నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. గుర్తించిన ప్రతి కేసును నిర్దేశిత విధానం ప్రకారం పరిశీలించి,అవసరమైన తదుపరి చర్యలు చేపట్టనున్నారు.అనధికార నిర్మాణాలను నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఫాలోఅప్ చర్యలు నిరంతరం కొనసాగించనున్నారు.




## హెచ్ఎం డబ్ల్యూ ఎస్ఎస్ బి అధికారులతో సమీక్ష సమావేశం

**పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు శ్రీ అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో జీఎం కృష్ణ,శేరిలింగంపల్లి నియోజకవర్గ డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.నియోజకవర్గ పరిధిలోని మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, పెండింగ్ లో ఉన్న మంచినీటి పైప్ లైన్ పనులపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అవసరమైన ప్రాంతాలలో బూస్టర్లను ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగా ఉన్న యూజీడీ పనులు చేపట్టవలసిన పనులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మంచినీటి సరఫరాలో అంతరాయం,తక్కువ ప్రెజర్ తో నీరు రావడం వంటి సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి, హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్ బి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రాజీవ్ గృహకల్ప, పాపిరెడ్డి కాలనీ, గోపి నగర్, నెహ్రూనగర్, తారానగర్,పలు ప్రాంతాల్లో యూజీడీ,మంచినీటి కొత్త లైన్ వేయాలని, పెండింగ్ మ్యాన్ హోల్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, హెచ్ ఎడబ్ల్యు ఎస్ఎస్ బి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి,తదితర ముఖ్య నాయకులు,కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి కేసీఆర్ కృషి

**ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)** దళితులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి వారి అభ్యున్నతికి కృషి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావుదేనని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో బీఆర్ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దళిత బంధు పథకం ద్వారా మరింత మంది అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ విభాగం నాయకులు గోల్కొండ మైసయ్య, మల్లెపాక యాదగిరి, ఉమామహేశ్వర్, పార్షపు శ్రీధర్, మద్దెల నర్సింహ, రుద్రల స్వామి, కడారి పెంటయ్య, కృష్ణ, స్కైలాబ్, కోదండ సురేష్, కొత్తపేట ప్రభాకర్, రాజేందర్, దప్పు వినోద్, కటేపక రవి, చెంగల్ చంద్ర మోహన్, కొంగర మహేష్, గౌరీశంకర్, సంగిపేట నరేష్, గోపి మధు, జలేందర్, నరేష్, శ్రీనివాస్, ఏర్పుల గాలయ్య, ఏర్పుల యాదయ్యతో పాటు మహిళా నాయకులు అనిత, పద్మ, విజయలక్ష్మి, నిర్మల, జ్యోతి, రేణుక, లక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ఐఐసీ కాలనీలో ఘనంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్:సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ గారు మరియు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన, ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై, అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచిస్తూ కార్యక్రమానికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా ఫారం--18 ద్వారా తమ పేరును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమని, ప్రతి అర్హుడికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, మహిళా అధ్యక్షురాలు హేమ లతా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి బసిరుద్దీన్ , ఫిరోజ్ చెక్క సురేష్ దొడ్ల శ్రీనివాస్ , లక్ష్మీనారాయణ , సురేష్ చంద్రశేఖర్ రెడ్డి సుధాకర్ రెడ్డి సాయిబాబా రోషన్ లావణ్య షైనాజ్ బేగం నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాన మంత్రి మోడీ అభివృద్ధి

ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో భారత్ ఒకటి

పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అరవింద్

బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవ జ్యోతి ర్యాలీ

పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్



**రాజేంద్రనగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** 2047 నాటికి 'వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాన మంత్రి మోడీ, బిజెపి ప్రభుత్వ లక్ష్యం అని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సేవ సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చేవెళ్ల పార్లమెంటు సభ్యుల కొండ విశ్వేశ్వర్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

గుజరాత్ నుండి యావత్ భారతదేశానికి నాయకత్వం వహించే స్థాయికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసాధారణ ప్రయాణం అద్వితీయం అన్నారు.వారు ప్రజాల సేవలో పని చేస్తూ ముఖ్యమంత్రి నుండి ప్రధానమంత్రి వరకు నిరంతరం పని చేస్తూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి ర్యాలీ చేపట్టామని అన్నారు.

ప్రజల పట్ల మోదీ గారికి ఉన్న అచంచలమైన నిబద్ధతకు, సేవా భావానికి, స్వయంసమృద్ధ భారతదేశాన్ని నిర్మించాలనే దృఢ సంకల్పానికి ఇది నిదర్శనం అన్నారు.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా దేశాన్ని నడిపిస్తూ, కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచిన మన ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ సేవా ప్రస్థానాన్ని మనమంతా సగర్వంగా జరుపుకుందాంఅని పిలుపు ఇచ్చారు. మోదీ తన పాతిక ఏళ్ల పాలనలో అటు గుజరాత్ లో ఇటు దేశ అభివృద్ధిలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశం భారత్ రూపు రేఖలు మార్చారని కొనియాడారు. వారు నేటికి 2001 వ సంవత్సరం అక్టోబర్ 07 తేదీన తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. నేటితో వారి ప్రజా సేవకు పాతిక ఏళ్ళు అని రాబోయే కాలంలో వారు 2047 వికసిత్ భారత్ వైపు దేశాన్ని నడిపిస్తారని అందుకు యావత్ దేశం వారికి అండగా ఉండాలని అన్నారు.పెద్ద నోట్ల రద్దు,జిఎస్టీ, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామాలయం, సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్, ఆహార భద్రత, ముద్ర యోజన, ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతాలు, దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టిస్తూ అనేక సంస్కరణలు, పథకాలు తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, మాజీ ఎమ్మెల్యే కేస్ రత్నం,మాజీ జిల్లా అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్,

భువనగిరి జిల్లా ఇంచార్జి



శ్రీవర్ధన్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, అందేలా శ్రీరాములు యాదవ్, శ్రీశైలం, శ్రీధర్, నోముల దయానంద్ గౌడ్, అర్జున్ రెడ్డి, శంకర్ రెడ్డి, అశోక్ గౌడ్, మహాలింగం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, జిల్లా యువ మోర్చ అధ్యక్షుడు అభినయ్ గౌడ్, మహిళా మోర్చ అధ్యక్షురాలు మమత రెడ్డి,బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ సాధ మల్లారెడ్డి,ఓబిసి మోర్చ సుదర్శన్ యాదవ్,ఎస్సీ మోర్చా,ఎస్టీ మోర్చా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, విజయ్ కుమార్, రాష్ట్ర , జిల్లా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి నగర్‌లో రూ.16 లక్షల సిఎంసీ నిధులతో సీసీ రోడ్డు ప్రారంభం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి )** బాచుపల్లి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని క్రాంతి నగర్‌లో సిఎంసీ నిధులు రూ.16 లక్షల వ్యయంతో 110 మీటర్ల పొడవున నిర్మించిన సీసీ రోడ్డును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన చోట నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కోటపాటి మురళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ బాల్ రెడ్డి, పద్మారావు, మనోజ్ పాల్గొన్నారు.అలాగే శ్రీ హోమ్స్ కాలనీ అధ్యక్షులు అంజయ్య గౌడ్, క్రాంతి నగర్ కాలనీ అధ్యక్షులు బుగ్గ రెడ్డి, క్రాంతి నగర్ అసోసియేషన్ కోశాధికారి శ్రీధర్, ఉపాధ్యక్షులు తోట హరిబాబు, కాంగ్రెస్ నాయకులు నరేష్, నవీన్ కుమార్, నరసింహులు, కృష్ణ, జగదీష్, భాషా, శ్రవణ్ మరియు క్రాంతి నగర్ సోషల్ వెల్ఫేర్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన

మక్తగూడ రియాల్టర్ సయ్యద్ అమీర్



కొత్తూరు అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా మక్తగూడ రియాల్టర్ సయ్యద్ అమీర్ కలిశారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ..?

బోడుప్పల్ సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ పర్యవేక్షణపై అనుమానాలు

ఫిర్యాదులు చేసినా స్పందన లేదంటున్న స్థానికులు

వివరణ కోసం ఫోన్ చేయగా ఫోన్ ఎత్తని సంబంధిత అధికారులు






**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ ఆదేశాల మేరకు పలు ప్రాంతాల్లో కూల్చివేత చర్యలు కొనసాగుతున్నప్పటికీ, బోడుప్పల్ సర్కిల్‌లో మాత్రం అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.అదనపు అంతస్తులు,భారీ షెడ్లు, అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాల వల్ల మున్సిపల్ ఆదాయానికి గండి పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగం,చైన్‌మెన్‌లు,ఫీల్డ్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాల్సి ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.ఇంతటి యంత్రాంగం ఉన్నప్పటికీ ఉల్లంఘనలు అరికట్టడంలో వైఫల్యం ఎందుకు ఏర్పడిందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.స్థానికుల కథనం ప్రకారం బోడుప్పల్ పెంటారెడ్డి కాలనీ వక్ఫ్ బోర్డులో పర్మీషన్ 4 వందల గజాలలో నిర్మాణం చేయమే కాకుండా మరలా దానిపై రెండు అంతస్తులు నిర్మాణం,పీర్జాదిగూడలోని గ్లోబల్ స్కూల్ సమీపంలో అదనపు అంతస్తు నిర్మాణం,బోడుప్పల్ ప్రధాన రోడ్డులో ముద్రా స్కూల్ పక్కన అదనపు అంతస్తు నిర్మాణం,సాయి ఐశ్వర్య మెయిన్ రోడ్డులో పరదాల మాటున షాపుల నిర్మాణంతో పాటు అదనపు అంతస్తులు, పూసల గోదాం సమీపంలో భారీ షెడ్డు నిర్మాణం వంటి పనులు కొనసాగుతున్నాయి.ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమేనని,సర్కిల్ వ్యాప్తంగా ఇలాంటి నిర్మాణాలు మరెన్నో ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

**ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం..!**

నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తూ జరుగుతున్న పనులపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.పట్టణ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి జరగకపోతే భవిష్యత్తులో ట్రాఫిక్, పార్కింగ్, డ్రైనేజీ తదితర సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

**ప్రజలకు అందుబాటులో రాని అధికారులు..?**

సర్కిల్ పరిధిలోని సమస్యలను తెలియజేయడానికి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లినా సంబంధిత అధికారులను కలవడం కష్టంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఫోన్ కాల్స్‌కు స్పందన లేకపోవడం, వాట్సాప్ సందేశాలకు సమాధానం రాకపోవడం వల్ల ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు.

**కమిషనర్ జోక్యం కోరుతున్న ప్రజలు..**

బోడుప్పల్ సర్కిల్‌లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఎంఎంసీ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై కూడా సమీక్ష నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలపై

వివరణ కోరగా.. స్పందించని అధికారులు!

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారుల వివరణ కోరేందుకు ఫోన్ ద్వారా సంప్రదించగా స్పందించలేదని సమాచారం. నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయా? ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై వివరణ కోరినా అధికారులు స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన అధికారులు మీడియా ప్రశ్నలకు కూడా స్పందించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆరోపణలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని వారు కోరుతున్నారు.

# వికసిత్ భారత్ సేవా సంకల్ప సభ మరియు జ్యోతి యాత్రలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్పల్లి అక్టోబర్ 7(ప్రజా జ్యోతి )** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానమంత్రిగా ప్రజా జీవితంలో 25 సంవత్సరాలుగా అందిస్తున్న నిరంతర సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వికసిత్ భారత్ 2047 నిర్మాణ లక్ష్యంతో ప్రజలను ఏకం చేయాలనే సంకల్పంతో జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "వికసిత్ భారత్ సేవా సంకల్ప సభ మరియు జ్యోతి యాత్ర" కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు నియోజకవర్గ బిజెపి నాయకులతో కార్యకర్తలతో పాల్గొన్నారు.శోభ గార్డెన్స్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవ దేశానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజల భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సంకల్పం సాకారం అవుతుందని వడ్డేపల్లి రాజేశ్వర రావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

శంషాబాద్ మండలం ముచ్చింతల్,రామనుజాపూర్, నానాజీపూర్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి







రాజేంద్రనగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.40 లక్షల ఎంపీ నిధులతో నూతనంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్,రామనుజాపూర్, నానాజీపూర్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను బుధవారం కత్తుల సుభాష్,మూడవత్ లావణ్య దేవేందర్, మైలారం సురేఖరాజు, బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి కలిసి చేవెళ్ల ఎంపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు ఎంపీ నిధులను సద్వినియోగం చేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వస్తువులు కల్పిస్తున్నామని అన్నారు. గ్రామాలలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించి వాటిని అధికారికంగా ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చామన్నారు. ఈ రోడ్ల నిర్మాణంలో ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకల్లో మరింత సౌకర్యం కలుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీరు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుంది అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అభివృద్ధి అనేది కేవలం ఆదిలకే పరిమితం కాకుండా ప్రజలకు కనిపించే విధంగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమన్నారు.దఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి,చిటికెల వెంకటయ్య, పెంటయ్య, మల్లేష్, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ సేవా సంకల్ప జ్యోతి యాత్రలో కొంపల్లి బీజేపీ నాయకులు



**కొంపల్లి, అక్టోబర్ 7(ప్రజా జ్యోతి )** దేశ అభివృద్ధే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని, 'వికసిత భారత్--2047' నిర్మాణానికి ప్రజలను ఏకం చేయాలనే సంకల్పంతో నిర్వహించిన వికసిత భారత్ సేవా సంకల్ప జ్యోతి యాత్రలో కొంపల్లి బీజేపీ నాయకులు పాల్గొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన శోభ గార్డెన్స్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. కొంపల్లి డివిజన్ అధ్యక్షుడు పెద్దబుద్ధుల సతీష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. "నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, జిల్లా నాయకులు జీవన్ రెడ్డి, శివాజీ రాజు, సరితరావు, ఝాన్సీ, శంకర్ నాయక్, యువమోర్చా నాయకులు శ్యామ్, ఉప్పరి మహేందర్, కొంపల్లి నాయకులు మాధురి, మహేశ్వర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, అజయ్ సాగర్, లక్ష్మణ్, అస్మాని సతీష్, తిరుపతి, వినోద్ నాయక్, సంగమేశ్వర్, భాను సాగర్, శ్రవణ్ గౌడ్, రాజేష్, హర్షవర్ధన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు సాంకేతికతపై అవగాహన కల్పించిన నిపుణురాలు



**మేడ్చల్, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** గుండ్లపోచంపల్లి మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ సైబర్ భద్రత విభాగం, రోటరాక్ట్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో బ్లాక్‌చెయిన్ సాంకేతికతపై నిపుణుల ప్రసంగ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 'బ్లాక్‌చెయిన్ సాంకేతికత ప్రాథమిక అంశాలు' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో నిపుణురాలు శాంభవి గంత్ల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బ్లాక్‌చెయిన్ సాంకేతికత ప్రాథమిక సూత్రాలు, దాని పనితీరు, పంపిణీ ఆధారిత సమాచార నమోదు వ్యవస్థ, వికేంద్రీకరణ, ఏకాభిప్రాయ విధానాలు, సమాచార భద్రత తదితర అంశాలను ఆమె వివరించారు. సైబర్ భద్రత, ఆర్థిక రంగం, డిజిటల్ లావాదేవీలు తదితర రంగాల్లో బ్లాక్‌చెయిన్ సాంకేతికత వినియోగం, భవిష్యత్తులో దాని ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని నిపుణురాలితో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై విద్యార్థులకు సాంకేతిక, ప్రాయోగిక అవగాహన కల్పించడంలో కార్యక్రమం ఉపయోగకరంగా నిలిచింది. కళాశాల సీ.ఎస్.ఈ. సైబర్ భద్రత విభాగాధిపతి డాక్టర్ అర్చనా బతుల మార్గదర్శకత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన కళాశాల కార్యదర్శి టి.వి. రెడ్డి, డైరెక్టర్లు సరోజా రెడ్డి, టి. అనురాగ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకటరావు, డీన్ డాక్టర్ ఈ. మధుసూదన్ రెడ్డి, విభాగాధిపతి డాక్టర్ అర్చనా బతులలకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదర్శ్ నగర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**ఉప్పల్, అక్టోబర్ 7, ప్రజా జ్యోతి** : ఆదర్శ్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం. చిలకనగర్ డివిజన్‌లోని ఆదర్శ్ నగర్ కాలనీ రోడ్ నంబర్ 12 లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు.
ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ ప్రాంతంలోని రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్, శనిగరం తిరుమలేష్, ఫోటోల రాజు, పల్లె రాములు, బాబు, జనార్ధన్, మధు నాయక్, నరేష్, శివరాం స్థానిక నాయకులు, కార్యకర్తలు మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ, చిల్కానగర్ డివిజన్లలో మంజూరైన అభివృద్ధి పనులు

టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలి



**ఉప్పల్,అక్టోబర్ 7, ప్రజా జ్యోతి** : బీరప్పగడ్డ, చిల్కానగర్ డివిజన్లలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి నిధులు మంజూరు చేయించారని, అట్టి పనులకు వెంటనే టెండర్లు పిలిచి, టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులను ప్రారంభించాలని కోరుతూ బుధవారం బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఆకిటి ఆగం రెడ్డి , చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీరప్పగడ్డ, చిల్కానగర్ డివిజన్లలో ప్రజల అవసరాల దృష్ట్యా పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, అయితే కొన్ని పనులకు ఇంకా టెండర్ ప్రక్రియ పూర్తికాలేదని తెలిపారు. మంజూరైన పనులకు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే టెండర్లు పిలిచి, టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత సమయం లో పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కొంపల్లి బాలరాజు, చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమర్, చందు, శివ, రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

మండల విద్యాధికారి పురం దాస్

ప్రభుత్వ బడి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌ల వితరణ

దాతృత్వంతో ముందుకొచ్చిన కొండకల్‌తండా వార్డు సభ్యులు పుణ్యానాయక్







**చేవెళ్ల, అక్టోబరు 07(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాసు అన్నారు. మండలంలోని తల్లారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కొండకల్‌తండా వార్డు సభ్యురాలు మేఘావత్ పుణ్యానాయక్ స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా పురం దాసు మాట్లాడుతూ.. విద్యార్థులకు కృత్యాధార బోధనతోపాటు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. పీఆర్‌టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లోనూ డిజిటల్ బోధనతో నాణ్యమైన విద్య అందిస్తున్నారని తెలిపారు. దాతలు ప్రభుత్వ పాఠశాలలకు సహకరిస్తే మౌలిక వసతులు మెరుగుపడి విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా రాణిస్తారని అన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు కొనగారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. తల్లారం సర్పంచ్ లక్ష్మీప్రసన్న శేఖర్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఉపసర్పంచ్ నవాజ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రోషన్, ముడిమ్యాల ప్రధానోపాధ్యాయుడు అక్షయ్, ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, ప్రీప్రైమరీ టీచర్ వసీమా, ఆయా వరలక్ష్మి, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు యాదమ్మ, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ పిఏసిఎస్ ఛైర్మన్ గా బండారు చంద్రపాల్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**కొత్తూరు అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** నందిగామ పిఏసిఎస్ ఛైర్మన్ గా బండారు చంద్రపాల్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పీఏసీఎస్ ద్వారా రైతులకు మెరుగైన సేవలందించేందుకు శక్తివంచనలేకుండా పనిచేస్తానని అన్నారు.

# "సేవా సంకల్ప అభియాన్"లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు





**ఉప్పల్,అక్టోబర్ 7, ప్రజా జ్యోతి** :సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవలు,అభివృద్ధి కార్యక్రమాలు,దేశ నిర్మాణంలో ఆయన పాత్రపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశం తో రామంతపూర్ డివిజన్‌లోని వి.ఎం.హెచ్.స్కూల్ విద్యార్థుల కు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి,వికసిత్ భారత్ ఉప్పల్ అసెంబ్లీ ఇంచార్జ్ గొరిగే కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహం గా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభ ఆలోచనానైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి వ్యాసరచన,చిత్రలేఖనపోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు చదువు తో పాటు కళలు, సృజనాత్మక కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు వారి భవిష్యత్ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ కన్వీనర్ బాలచందర్, బండారు వెంకటరావు, డివిజన్ అధ్యక్షులు సంతోష్ గుప్తా, వి.ఎం.హెచ్. స్కూల్ కరస్పాండెంట్ శీలం సోమశేఖర్ గౌడ్,స్కూల్ ఇన్‌చార్జ్ శివాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ముద్దం నర్సింహ యాదవ్



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట్ అబ్రహార్‌నగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నేత సాదిక్ బాయ్ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అబ్రహార్‌నగర్‌లోని సాదిక్ బాయ్ నివాసానికి వెళ్లిన ముద్దం నర్సింహ యాదవ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, సిహెచ్. పోచయ్య, బాబా, మెరాజ్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ఐఐసీ కాలనీలో ఘనంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్: సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మరియు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన, ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై, అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచిస్తూ కార్యక్రమానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా ఫారం--18 ద్వారా తమ పేరును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమని, ప్రతి అర్హుడికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, మహిళా అధ్యక్షురాలు హేమ లతా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి బసిరుద్దీన్ , ఫిరోజ్ చెక్క సురేష్ దొడ్ల శ్రీనివాస్ , లక్ష్మీనారాయణ , సురేష్ చంద్రశేఖర్ రెడ్డి సుధాకర్ రెడ్డి సాయిబాబా రోషన్ లావణ్య షైనాజ్ బేగం నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రద్దైన దరఖాస్తులపై ఆరా తీసిన ఆదిరెడ్డి మోహన్‌రెడ్డి



**కొంపల్లి అక్టోబర్ 7(ప్రజా జ్యోతి )** కొంపల్లి డివిజన్ పరిధిలో రద్దైన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను కాంగ్రెస్ పార్టీ కొంపల్లి డివిజన్ అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్‌రెడ్డి తెలుసుకున్నారు. ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తుల్లో రద్దైన వాటి వివరాలను పరిశీలించి, అవి ఏ కారణాలతో రద్దయ్యాయనే అంశాలపై సంబంధిత వ్యక్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయిస్తున్న నేపథ్యంలో, దరఖాస్తుల తిరస్కరణకు కారణాలు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆదిరెడ్డి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. అర్హత ఉన్న దరఖాస్తులు ఏమైనా సాంకేతిక లేదా ఇతర కారణాలతో రద్దయి ఉంటే వాటిని గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే రద్దైన దరఖాస్తులపై పూర్తి వివరాలను సేకరించి, అవసరమైన చోట అధికారులతో మాట్లాడి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవడం, సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం, అంజి తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న " ప్రధాని నరేంద్ర మోదీ "

గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో "సేవా జ్యోతి" వెలిగించి వైభవంగా ప్రారంభమైన 'సేవా సంకల్ప్ అభియాన్'

భారీ బైక్ ర్యాలీ



**ఉప్పల్, అక్టోబర్ 7, ప్రజాజ్యోతి** : నరేంద్ర మోదీ ప్రజాప్రతినిధిగా (ముఖ్యమంత్రిగా, అనంతరం ప్రధానమంత్రిగా) బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా 25 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, 'సేవా సంకల్ప్ అభియాన్' వెంకటరెడ్డి నగర్ డివిజన్ కన్వీనర్ గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యం లో బుధవారం (అక్టోబర్ 07) భారీ బైక్ ర్యాలీని అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డి. గిరివర్ధన్ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.
ఈ సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 'సేవా జ్యోతి యాత్ర'ను పురస్కరించుకుని, పవిత్ర సేవా జ్యోతిని వెలిగించి వెంకటరెడ్డి నగర్ బస్ స్టాండ్ వద్ద ఘనంగా బైక్ ర్యాలీని ప్రారంభించారు. సుమారు 100కు పైగా బైకులతో వెంకన్న బస్టాప్ నుంచి బయలుదేరడం జరిగింది

# సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక సేవా కేంద్రం ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ భూమి కేటాయించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి**



ఉప్పల్,అక్టోబర్ 7, ప్రజా జ్యోతి : వృద్ధాప్యంలో ఉన్న సీనియర్ సిటిజన్స్‌కు ఆరోగ్యం, ఆత్మీయత,సామాజిక భద్రత, వినోదం, ప్రభుత్వ సేవలు ఒకే చోట అందుబాటులో ఉండేలా ప్రత్యేక డే కేర్ సెంటర్, హెల్త్ క్లబ్, వాకింగ్ ట్రాక్, లైబ్రరీ, హెల్త్ క్లినిక్, హెల్ప్ డెస్క్ తదితర సౌకర్యాలతో సీనియర్ సిటిజన్స్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ - చిలుకానగర్ డివిజన్ యూనిట్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన మౌలిక వసతులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన సంక్షేమ కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో చర్చించి వినతిపత్రాన్ని అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్ పరిధిలో సుమారు 600 మంది 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు ఉన్నారని తెలిపారు. వయస్సు పెరిగే కొద్దీ ఒంటరితనం, ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, వైద్య సేవలకు సంబంధించిన ఇబ్బందులు, ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ సేవలు పొందడంలో ఎదురయ్యే సమస్యలు ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ ప్రతిరోజూ ఒకచోట కలుసుకుని తమ అనుభవాలను పంచుకునేలా, ఆరోగ్యాన్ని కాపాడుకునేలా, సామాజికంగా చురుకుగా ఉండేలా ఒక ప్రత్యేక డే కేర్ సెంటర్ అవసరమని వారు వివరించారు. ఈ కేంద్రంలో వాకింగ్ ట్రాక్, హెల్త్ క్లబ్, యోగా, వ్యాయామం, లైబ్రరీ, వార్తాపత్రికలు చదివే సౌకర్యం, వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించే హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు.

**ప్రభుత్వ సేవలకు హెల్ప్ డెస్క్**

వృద్ధులకు ఆధార్, పెన్షన్, ఆరోగ్య పథకాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారం దరఖాస్తు ప్రక్రియలో సహాయం అందించేలా ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అదేవిధంగా సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించడం, బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయించడం, అవసరమైనప్పుడు వైద్య నిపుణుల సలహాలు అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

**వృద్ధులకు ఆత్మీయ వాతావరణం**

వృద్ధాప్యంలో చాలామంది ఒంటరితనంతో బాధపడుతున్నారని, కుటుంబ సభ్యులు ఉద్యోగాలు, ఇతర బాధ్యతల కారణంగా ఎక్కువ సమయం కేటాయించలేని పరిస్థితుల్లో సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేకంగా ఒక సేవా కేంద్రం ఉంటే వారికి ఎంతో ఆత్మీయత, మానసిక ఉల్లాసం లభిస్తుందని వారు పేర్కొన్నారు.వృద్ధులు తమకు తెలిసిన వారితో కలిసి సమయం గడపడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు, ఆటలు, పఠనం వంటి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రభుత్వ భూమి కేటాయించాలని విజ్ఞప్తి**

ఈ అన్ని సేవలను ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకురావడానికి చిలుకానగర్ ప్రాంతంలో అందుబాటులో ఉన్న ~~~ నాచారం యూనిట్ పరిధిలోని లక్ష్మీ స్టార్చ్ పరిశ్రమకు సంబంధించిన ప్రభుత్వ భూమిలో సుమారు 10 ఎకరాల స్థలాన్ని సీనియర్ సిటిజన్స్ సేవా కేంద్రం నిర్మాణం కోసం కేటాయించాలని వారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కోరారు.కేటాయించే భూమిని పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, కేవలం సీనియర్ సిటిజన్స్ సంక్షేమం సేవా కార్యక్రమాల కోసమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించబోమని తెలిపారు.

**దాతల సహకారంతో నిర్మాణం**

భూమి కేటాయిస్తే భవనాల నిర్మాణానికి దాతలు, సేవా సంస్థలు, సీనియర్ సిటిజన్స్ సంఘ సభ్యులు ప్రభుత్వ ప్రతినిధుల సహకారంతో అవసరమైన నిధులు సమీకరించి, దశలవారీగా నిర్మాణాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్‌లో అవసరమైతే ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరాశ్రయ వృద్ధులకు ఆశ్రయం కల్పించే విధంగా వృద్ధాశ్రమం/సహాయక కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా తమకు ఉందని వివరించారు.

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి**

వృద్ధుల సంక్షేమం ఒక సామాజిక బాధ్యతగా భావించి, ఈ ప్రతిపాదనను మానవతా దృక్పథంతో పరిశీలించి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో చర్చించి, అనుకూలమైన ప్రభుత్వ భూమిని కేటాయించేలా సహకరించాలని అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కోరారు.సీనియర్ సిటిజన్స్‌కు ఉపయోగపడే ఈ సేవా కేంద్రం ఏర్పాటైతే చిలుకానగర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని వందలాది మంది వృద్ధులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుతుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీనియర్ సిటిజన్స్ ప్రతినిధుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైన మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి సహకరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ చిలుకానగర్ డివిజన్ యూనిట్ అధ్యక్షులు బొమ్మగోని దాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోడ విద్యాసాగర్, కోశాధికారి షామీర్‌పేట చంద్రయ్య, సలహాదారులు ఆర్.ఎస్. శంభు ప్రసాద్, పెండెం నాగార్జున, రాంచర్ల బాలరాం, పాలుగుల యాదగిరి, దండు అంజయ్య, దర్గా కృష్ణ, లాండేరు విఠల్, ఉపాధ్యక్షులు మాధవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్లె రాములు, దేవులపల్లి పురుషోత్తం, కార్యదర్శులు విజయగిరి వెంకట చారి, పొన్నాల రామ్ రెడ్డి, చిదురాల సదాశివ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాచారం, రాయన్నగూడ దత్తత గ్రామాల్లో పంటల సమస్యలపై శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి సందర్శన




**రాజేంద్రనగర్, అక్టోబర్ (ప్రజా జ్యోతి)** అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చెందిన శాస్త్రవేత్తల బృందం బుధవారం దత్తత గ్రామమైన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం- రాయన్నగూడ గ్రామాల్లో వివిధ పంటల్లో క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించేందుకు క్షేత్ర సందర్శనలు నిర్వహించింది. ఈ బృందంలో డా. శ్రీధర్ సిద్ధి, సీనియర్ శాస్త్రవేత్త (వరి), డా.లక్ష్మీ ప్రసన్న, ప్లాంట్ బ్రీడింగ్ సైంటిస్ట్, డా.అరుణశ్రీ, కీటక శాస్త్రవేత్త , మరియు డా. యూ. స్రవంతి, ఉద్యాన శాస్త్రవేత్త,శంషాబాద్ మండలం వ్యవసాయాధికారిని శ్వేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరి, గులాబీ, చామంతి, బెండ, మిరప, టమాటో తదితర పంటలను పరిశీలించడంతో పాటు రైతులు శ్రీనివాస్, యాదయ్య, జంగయ్య తదితరుల పంటలను కూడా శాస్త్రవేత్తలు పరిశీలించారు. వరి పంటలో కంకి నల్లి మరియు పొటాష్ పోషక సంబంధిత సమస్యలు, గులాబీలో బ్లాక్ స్పాట్, టమాటోలో తెగుళ్ల సమస్యలు, బెండలో ఆకు పురుగు సమస్యలను గుర్తించి, వాటి నివారణకు తగిన శాస్త్రీయ సూచనలు, సలహాలను అందించారు.వరి పంట ప్రస్తుతం పొట్ట దశ నుంచి ఈనిక దశలోకి వచ్చింది. చివరి డోసులో యూరియాతో పాటు పొటాష్‌ను తప్పకుండా వేసుకోవాలని తెలిపారు. పంటలో కంకి నల్లి కనిపిస్తున్నందున, ఎకరానికి 200 మి.లీ. స్పైరోమెసిఫెన్ మందును 7--10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి. గులాబీ మరియు చామంతి మొగ్గ దశలో ఉన్నాయి వాటికి సంబంధించినటువంటి సూక్ష్మ మరియు స్థూల పోషకాల ఫర్టిగేషన్ షెడ్యూలు గురించి వివరించడం జరిగిందన్నారు. టమాటలో తెగుళ్ల సమస్యకు సంబంధించిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల స్థానిక ఉద్యాన, వ్యవసాయ విస్తరణ అధికారులు కిషోర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సర్పంచ్ శాంతమ్మ యాదయ్య ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

**20 పశువులకు సుడి పరీక్షలు.**

**5 పశువులకు కృత్రిమ గర్భధారణ**



**షాబాద్ అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి ):--** షాబాద్ మండలం హైతాబాద్ గ్రామపంచాయతీ పరిధిలోని అంకుగూడ గ్రామంలో రాష్ట్ర పశు ఘన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైతాబాద్ గ్రామ సర్పంచ్ శాంతమ్మ యాదయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పశుపోషకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.రేగడిదోస్వాడ పశు వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న ఆధ్వర్యంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 20 పశువులకు సుడి పరీక్షలు నిర్వహించడంతో పాటు 5 పశువులకు కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన వైద్య సూచనలు, పశుపోషణపై అవగాహన కల్పించారు.పశువులకు సకాలంలో వైద్య పరీక్షలు చేయించడం, వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, మెరుగైన పశు సంరక్షణ పద్ధతులను పాటించడం వల్ల పశుపోషకులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని వైద్య సిబ్బంది సూచించారు. పశువుల ఆరోగ్యంతో పాటు పాల ఉత్పత్తి పెంపొందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పశు వైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నార్సింగి సర్కిల్ లో వన్ డే -- వన్ వార్డ్ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి పర్యటన

**ఖానాపూర్ గ్రామంలో పౌర సమస్యలపై సమీక్ష**

**ప్రజలు లేవనెత్తిన సమస్యలకు డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వన్ డే -- వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా నార్సింగి సర్కిల్-45 డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఖానాపూర్ గ్రామం, వార్డు నం.126లో పర్యటించారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బందితో మాట్లాడి పౌర సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాలను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులపై సమీక్ష నిర్వహించారు.
ప్రధానంగా ప్రజల నుంచి వచ్చిన ముఖ్యమైన సమస్యలు ఫిరంగి నాలా మొత్తం చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.భూగర్భ మురికి కాలువలను పరిశీలించి, మురికి నిల్వ కాకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఖానాపూర్‌లో మంచినీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. దోమల సమస్య చాలా ఎక్కువగా ఉన్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.గ్రామంలో సరైన రోడ్డు లేనందున 1.5 కిలోమీటర్ల రోడ్డు కావాలని అడిగారు. స్థానికులు తెలియజేసిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, సాంకేతికంగా సాధ్యమైన మేరకు, అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చారు.గుర్తించిన ప్రాంతాలను సంబంధిత ఇంజినీరింగ్, శానిటేషన్, ఇతర ఫీల్డ్ సిబ్బంది వెంటనే పరిశీలించి అంచనా వేసి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంతోష్, బిల్ కలెక్టర్ రవీందర్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, వర్క్ ఇన్స్పెక్టర్లు శేఖర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు ప్రచారాలు: ఎమ్మెల్యే

**మహిళల పట్ల గౌరవంతో ఆప్యాయంగా పలకరించా**

**వక్రబుద్ధితో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు!**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

**బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం..**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 7 ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుతీరును పరిశీలించేందుకు మంగళవారం బొంగులూరు చౌరస్తా నుంచి తుర్కయంజాల్ మాసబ్ చెరువు వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఖండించారు. బస్సులో విద్యార్థినులతో ఆప్యాయంగా పలకరిస్తూ మాట్లాడిన ఘటనను వక్రీకరించి ప్రచారం చేయడం సరికాదని అన్నారు. కాలేజ్ జోన్‌గా ఉన్న ఇబ్రహీంపట్నం ప్రాంతంలో మహిళలు, విద్యార్థినులు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎక్కువగా వినియోగించుకుంటున్న తరుణంలో, పథకం అమలుతీరును స్వయంగా తెలుసుకునేందుకే బొంగులూరు ఓఆర్ఆర్ వద్ద ఆర్టీసీ బస్సులో ఎక్కి ప్రయాణించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తనను చూసిన విద్యార్థులు, విద్యార్థినులు వచ్చి మాట్లాడిన సమయంలో వారితో తన బిడ్డల్లా ఆప్యాయంగా ముచ్చటించానని వెల్లడించారు. బస్సు రింగు రోడ్డు మలుపు తిరుగుతున్న సమయంలో కదులుతున్న బస్సులో చిత్రీకరించిన దృశ్యాలను, బీఆర్ఎస్ నేతలు తమకు అనుకూలంగా వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేయించారని ఆరోపించారు. మహిళలు, ఆడబిడ్డలంటే తనకు అపారమైన గౌరవం ఉందని మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ విమర్శల పేరుతో ఇలాంటి ఘటనలను వక్రబుద్ధితో వక్రీకరించడం సరికాదని, బీఆర్ఎస్ నేతల వ్యవహారశైలిని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.తగిన రీతిలో బుద్ధి చెప్తాం: ఎమ్మెల్యే...
మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం అమలుతీరును పరిశీలించేందుకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై బీఆర్ఎస్ నేతలు వక్రబుద్ధితో సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఖండించారు. తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

# జిల్లా మెడికల్ అధికారిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 7, ప్రజాజ్యోతి:** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ వైద్య సేవలు, ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలు, ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక వసతులు, ప్రజారోగ్య సమస్యలపై చర్చించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. నియోజకవర్గంలో వైద్య రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయంతో పనిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# ఫ్లెక్సీ తొలగింపుపై బీజేపీ నేతల ఆగ్రహం

**. పోలీసులకు ఫిర్యాదు.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**బోయిన్ పల్లి, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా జ్యోతి కలశ యాత్ర' ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు తొలగించడంపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సికింద్రాబాద్ పరిధిలోని హస్మత్‌పేట్ కూడలి వద్ద మంగళవారం రాత్రి 262వ డివిజన్ బీజేపీ నాయకులు ఫ్లెక్సీ బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం అక్కడికి వెళ్లి చూడగా ఫ్లెక్సీ కనిపించకపోవడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు.ఫ్లెక్సీని తొలగించిన వ్యక్తులను గుర్తించి, ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు పోలీసులను కోరారు. ప్రజా కార్యక్రమాలకు సంబంధించిన ప్రచార సామగ్రిని అనుమతి లేకుండా తొలగించడం సరికాదని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పప్పు పటేల్, సీనియర్ నాయకులు మక్కాల నర్సింగ్‌రావు, కృష్ణమోహన్, రాజుగౌడ్, పి. లక్ష్మణ్‌గౌడ్, 262వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ జాగృత దివస్ పోస్టర్ ఆవిష్కరణ





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** సైబర్ నేరాలపై ప్రజల అవగాహనను బలోపేతం చేయడం, సురక్షితమైన డిజిటల్ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా, సైబరాబాద్ పోలీసులు, ఎస్.సి.ఎస్.సి.సహకారంతో సైబరాబాద్ కమిషనరేట్ ఆడిటోరియంలో సైబర్ జాగృత దివస్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.సైబర్ మోసాల పెరుగుతున్న ముప్పు,డిజిటల్ వేదికలు,సేవలను ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన సందేశంగా పనిచేసే సైబర్ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.అధిక సైబర్ అవగాహన, బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తన యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పడానికి ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి సీనియర్ పోలీసు అధికారులు, ఎస్.సి.ఎస్.సి.ప్రతినిధులు, సైబర్ వారియర్స్ వాలంటీర్లు హాజరయ్యారు.వాలంటీర్లతో సహా 200 మందికి పైగా సైబర్ వారియర్స్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఇది సైబర్ మోసాలకు సంబంధించిన పరస్పర సంభాషణ, అవగాహన,అనుభవాలను పంచుకోవడానికి ఒక బలమైన వేదికను అందించింది. సాధారణ మోసాల పద్ధతులను అర్థం చేసుకోవడం, హెచ్చరిక సంకేతాలను గుర్తించడం,వారి కుటుంబాలు,సమాజంలో అవగాహన వ్యాప్తి చేయడంపై ఈ కార్యక్రమం పాల్గొనేవారికి సహాయపడటంపై దృష్టి సారించింది.అవగాహన సదస్సులో, సైబరాబాద్ డీసీపీ సైబర్‌క్రైమ్స్ కె. పుష్ప, వాలంటీర్లు,సైబర్ వారియర్స్‌తో మాట్లాడుతూ.. వివిధ రకాల సైబర్ మోసాలు మరియు అవి ఎందుకు జరుగుతాయో వివరించారు.ఆమె డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, యూపీఐ చెల్లింపు మోసాలు, సెక్స్‌టార్షన్,ఆర్థిక, పెట్టుబడి మోసాల గురించి చర్చిస్తూ,బాధితులను మోసగించడానికి మోసగాళ్లు భయం,దురాశ,ఆత్రుత వంటి భావోద్వేగాలను ఎలా ఉపయోగించుకుంటారో వివరించారు.పోలీసు అధికారిగా నటిస్తూ ఎవరైనా ఫోన్ చేస్తే ప్రజలు ఏమి చేయాలో కూడా ఆమె వివరించారు మరియు అనుమానాస్పద సంభాషణలను ధృవీకరించుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.వాలంటీర్లు తమ ఆలోచనలను మరియు మోసాల అనుభవాలను పంచుకున్నారు,అటువంటి పరిస్థితులను వారు ఎలా అధిగమించారో కూడా తెలియజేశారు.ఈ సదస్సు ఆగండి.ఆలోచించండి. ధృవీకరించుకోండి.అనే సరళమైన విధానాన్ని పునరుద్ఘాటించింది.ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్, ఎస్సీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, సైబరాబాద్ డీసీపీ సైబర్‌క్రైమ్స్ కె. పుష్పఅతిథులుగాహాజరయ్యారు.అతిథులను ఉద్దేశించి ఎస్ సి ఎస్ సి డైరెక్టర్ రష్మి శ్రీవాస్తవ ఎస్ సి ఎస్ సి అసోసియేట్ డైరెక్టర్ వై.భాను మూర్తి ప్రసంగించారు.కార్యక్రమం ముగింపులో, ఐపీఎస్ అధికారి డాక్టర్ ఎం.రమేష్ సైబర్ జాగృక్తా దివస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.అవగాహన సదస్సులో పంచుకున్న సందేశాలను స్పష్టమైన ప్రజా భద్రతా సమాచారంగా ఏకీకృతం చేస్తూ,ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.డిజిటల్ సేవలను ఉపయోగిస్తున్నప్పుడు పౌరులు అప్రమత్తంగా ఉండటం,అనుమానాస్పద కమ్యూనికేషన్‌లను ప్రశ్నించడం, స్పందించే ముందు ధృవీకరించుకోవడం, సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం వంటివి ఈ చొరవ ద్వారా ప్రోత్సహించబడతాయి.

## మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు ఘనాభినందనలు.. అల్వాల్‌లో బీజేపీ భారీ ర్యాలీ

### వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్రలో పాల్గొన్న ఈటల రాజేందర్

**అల్వాల్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)** ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవను పురస్కరించుకుని మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో అల్వాల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందిరానగర్ కాలనీలోని శోభ గార్డెన్స్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్ర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఢిల్లీలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని అల్వాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు లైవ్ ద్వారా వీక్షించారు. 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని ప్రధాని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా అలుపెరగని సంకల్పంతో దేశ ప్రజలకు సేవలందిస్తున్నారని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా మోదీ నాయకత్వంలో భారత్ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల మాణిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్ రెడ్డి, ప్రభాకర్ రావు, తాడూరి శ్రీనివాస్, మల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, మాజీ కార్పొరేటర్లు శ్రావణ్ కుమార్, రాజ్యలక్ష్మితో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# మోదీ ప్రజా జీవితానికి 25 ఏళ్లు

### దేశాభివృద్ధిలో కీలక పాత్ర.. వికసిత్ భారత్ దిశగా అడుగులు- ఎంపీ ఈటల రాజేందర





**బోయిన్ పల్లి, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో అల్వాల్ సర్కిల్ పరిధిలోని కానాజిగూడ శోభా గార్డెన్‌లో 'వికసిత్ భారత్ సంకల్ప సభ'ను ఘనంగా నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్‌రెడ్డి, ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌తో పాటు పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భారీ స్క్రీన్‌పై మోదీ ప్రసంగం వీక్షణ**

కార్యక్రమంలో ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ శ్రేణులతో కలిసి సామూహికంగా వీక్షించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మోదీ ప్రజా జీవితంలో కొనసాగుతున్న తీరు, దేశాభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్టను పెంచడంలో మోదీ కీలక పాత్ర పోషించారని అన్నారు.భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాని ముందుకు సాగుతున్నారని, ఆయన నాయకత్వంలో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.

**కాషాయమయమైన అల్వాల్**

అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ జ్యోతి ప్రజ్వలన చేసి భారీ ర్యాలీని ప్రారంభించారు. బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో అల్వాల్ పరిసర ప్రాంతాలు కాషాయమయంగా మారాయి. 'మోదీ.. మోదీ', 'భారత్ మాతాకీ జై' నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ శ్రేణులు భారీగా తరలివచ్చి తమ మద్దతు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మ, మాధవ్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సూర్య, అనిల్, కార్తీక్ గౌడ్, రాజి రెడ్డి, కార్తీక్, బీజేపీ నాయకులు లక్ష్మణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్‌లో బైక్ స్టంట్లు, ముగ్గురు యువకులు అరెస్ట్

నంబర్ ప్లేట్లు లేని హోండా డియో బైక్‌లపై రెచ్చిపోయిన ఆకతాయిలు

నంబర్ ప్లేట్లు తొలగించి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

అత్తాపూర్ పిఎస్ ఇన్స్పెక్టర్ సీతయ్య



**రాజేంద్రనగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** నంబర్ ప్లేట్లు తొలగించి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అత్తాపూర్ పిఎస్ ఇన్స్పెక్టర్ సీతయ్య హెచ్చరించారు.పబ్లిక్ రోడ్లపై ప్రాణాంతక బైక్ స్టంట్లు చేస్తూ, మితిమీరిన వేగంతో రెచ్చిపోయిన ముగ్గురు యువకులను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేశా.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి ఎట్రోలింగ్‌లో భాగంగా అత్తాపూర్ పిల్లర్ నంబర్ 257 సమీపంలో ముగ్గురు యువకులు నంబర్ ప్లేట్లు లేని మూడు హోండా డియో బైక్‌లపై (ఒకటి వైట్ అండ్ బ్లూ, రెండు గ్రే రంగు) తీవ్ర గందరగోళం సృష్టిస్తూ, విపరీత వేగంతో వాహనాలు నడుపుతూ, ప్రాణాంతక స్టంట్లు చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వికృత దృశ్యాలను వారు ఇన్‌స్టాగ్రామ్‌లో కూడా పోస్ట్ చేశారు.ఈ చర్యల వల్ల సాధారణ ప్రయాణికులకు తీవ్ర భయాందోళనలు కలిగడమే కాకుండా రోడ్డు భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లింది.దీనిపై అత్తాపూర్ పెట్రోల్ కార్ ఇన్‌ఛార్జ్ కానిస్టేబుల్ అంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మోటారు వాహనాల చట్టం కింద కేసు నమోదు చేశారు.నెహ్రూ నగర్ కాచిగూడ కు చెందిన (1) మహమ్మద్ మోహినుద్దీన్ అలియాస్ మోహిన్, నెహ్రూ నగర్ యాకత్పుర చార్మినార్ కు చెందిన (2) మహమ్మద్ రిజ్వాన్, సిఐబి క్వార్టర్ కాచిగూడ చెందిన తౌహిద్ లను అరెస్టు చేసి పలు సెక్షన్లో పై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

**తల్లిదండ్రులకు పోలీసుల సూచనలు**



మైనర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దు.

పిల్లలు సోషల్ మీడియా పిచ్చి, రీల్స్ వ్యామోహంతో లేదా వ్యూస్/లైక్స్ కోసం ప్రమాదకర స్టంట్లు చేయకుండా వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనించండి.

లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణమైతే పిల్లలపైనే కాకుండా తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం అన్నారు.

**పోలీస్ శాఖ హెచ్చరిక**

పబ్లిక్ రోడ్లు, ఫ్లైఓవర్లపై రాంగ్ రూట్, నంబర్ ప్లేట్ లేకుండా తిరగడం, స్పీడ్ రేసింగ్ లేదా స్టంట్లు చేయడం తీవ్రమైన నేరం. నంబర్ ప్లేట్లు తొలగించి వాహనాలు నడిపే వారిపై, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై మోటారు వాహనాల చట్టం, బిఎన్ఎస్ సెక్షన్ల కింద నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తారు. సీసీటీవీలు, సోషల్ మీడియా నిఘా ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## తిమ్మారెడ్డిగూడ గ్రామంలో హర్ ఘర్ జల్ కార్యక్రమం

ఇంటింటా ఇంకుడు గుంతల ఏర్పాటు

గ్రామ సర్పంచ్ గుత్తి చెన్నయ్య






**షాబాద్అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి ):--** తిమ్మారెడ్డిగూడ గ్రామంలో హర్ ఘర్ జల్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుత్తి చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యంతో పాటు ఇంటింటా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షపు నీటిని భూగర్భ జలాల పెంపునకు వినియోగించుకునేలా ప్రతి కుటుంబం ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.గ్రామంలో నీటి వృథాను అరికట్టి, వర్షపు నీటిని సంరక్షించేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## మౌల్యాంకనం వేగవంతంగా, పారదర్శకంగా జరిగేలా చూడాలి

విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా చూసుకోవాలి

రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు

శంషాబాద్ మండలంలోని పలు గ్రామాలలోని పాఠశాలల్లో డీఈవో వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీలు





**రాజేంద్రనగర్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** మౌల్యాంకనం వేగవంతంగా, పారదర్శకంగా జరిగేలా చూడాలని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులకు ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా డిఇఓ శంషాబాద్‌లోని జడ్పీహెచ్ఎస్ (బాలుర) పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎక్స్‌టర్నల్ మౌల్యాంకనం సెంటర్‌ను సందర్శించి, పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఈ విద్యాసంవత్సరం నుండి నూతనంగా 6వ తరగతి మరియు 9వ తరగతి విద్యార్థుల సా–1, సా–2 పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ఎక్స్‌టర్నల్ పద్ధతిలో నిర్వహించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద శంషాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఆరు, తొమ్మిదవ తరగతి విద్యార్థుల సమ్మేటివ్ 1 జవాబు పత్రాలు మూల్యాంకనం గత 4 రోజుల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు శంషాబాద్ పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి , మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఎవాల్యూషన్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మౌల్యాంకనం వేగవంతంగా, పారదర్శకంగా జరిగేలా చూడాలని సంబంధిత ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు పలు సూచనలు చేశారు. అనంతరం, తన పర్యటనలో భాగంగా ఆయన ఎంపిపీఎస్ రాళ్ళగూడ, ఎంపిపీఎస్ సాతంరాయి పాఠశాలను సందర్శించి, తరగతి గదులను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్ స్తంభం తొలగింపు

ప్రజల ఫిర్యాదుపై స్పందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి తొలగించారు మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్. స్థానిక ప్రజల నుంచి అందిన ఫిర్యాదుపై స్పందించిన ఆయన విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ప్రమాదం కలగకుండా స్తంభాన్ని తొలగించేలా చర్యలు చేపట్టారు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.ఈ సందర్భంగా ముద్దం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

# రాజకీయ భవిష్యత్తు లేదనే దురుద్దేశంతో తప్పుడు ప్రచారాలు.!

మహిళల గౌరవాన్ని దిగజార్చే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు

ఎమ్మెల్యే పట్ల తప్పుడు ప్రచారాలు మానుకోవాలి లేదంటే తగిన రీతిలో బుద్ధి చెప్తాం.

ఆదిభట్ల డివిజన్ అధ్యక్షులు పల్లె రజనీకాంత్ గౌడ్

సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 7 ప్రజాజ్యోతి:** రాజకీయ భవిష్యత్తు కోల్పోతున్నామనే దురుద్దేశంతో ఇంతటి దుర్మార్గానికి పాల్పడుతున్నారని, ఆదిభట్ల డివిజన్ అధ్యక్షులు పల్లె రజనీకాంత్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులపై మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై, సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలను చేస్తున్నటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, పల్లె రజనీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి,ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆదిభట్ల సర్కిల్ ఆదిపట్ల డివిజన్ అధ్యక్షులు పల్లె రజనీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణంతో, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మహిళలకు చేకూరుతున్న లబ్ధి, వారికి ఆర్టీసీ అందిస్తున్న సౌకర్యాలపట్ల తెలుసుకునేందుకు, మంగళవారం రోజున బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్ నుంచి తుర్కయంజాల్ వరకు ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రయాణించారు. తోటి మహిళా ప్రయాణికులతో ముచ్చటించి ఉచిత బస్సు ప్రయాణంతో వాళ్లకు చెందుతున్న లబ్ధి, అందుతున్న సౌకర్యాలు గురించి ఆప్యాయంగా పలకరిస్తూ తెలుసుకున్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే రంగారెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రజనీకాంత్ గౌడ్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపించే వ్యక్తి ఎమ్మెల్యే రంగారెడ్డి అని అలాంటి వ్యక్తిపై వక్రబుద్ధితో తప్పుడు ఆలోచనలతో సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా వ్యవహరించడం తగదని, ఇప్పటికైనా చిల్లర చేష్టలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

రాజకీయ భవిష్యత్తు లేని కారణంగానే తప్పుడు ప్రచారాలు...

గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజల సంక్షేమం అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేనటువంటి వ్యక్తులని దుయ్యబట్టారు. ఈరోజు ప్రజాసంక్షేమం కోసం అభివృద్ధి కోసం పాటుపడుతున్న నాయకుల పట్ల తప్పుడు ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాబోయే రోజుల్లో రాజకీయ భవిష్యత్తు కోల్పోతున్నామనే ఉద్దేశంతో ఇంతటి దుర్మార్గానికి పాల్పడుతున్నారని పల్లె రజనీకాంత్ గౌడ్ మండిపడ్డారు. రాజకీయ భవిష్యత్తు లేదనే దురుద్దేశంతో తప్పుడు ప్రచారాలు.! మహిళల పట్ల గౌరవం లేని వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, రజినీకాంత్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల పట్ల గౌరవం లేని వ్యక్తులే తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని, ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే పట్ల దుష్ప్రచారాలు చేస్తూ, సమాజంలో మహిళల గౌరవాన్ని దిగజార్చే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు.

# ఓటరు జాబితా సవరణ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నమోదు పై అవగాహన

పరిగిలో రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం

క్లెయిమ్స్, అభ్యంతరాలు, నో మ్యాపింగ్ కేసులు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై దిశానిర్దేశం



**పరిగి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో భాగంగా పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) ఎం. వాసుచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ప్రక్రియ, నోటీసుల జారీ, విచారణల నిర్వహణ, అనామలీస్, లాజికల్ ఎర్రర్స్, నో మ్యాపింగ్ కేసుల పరిశీలన, పరిష్కార చర్యలపై వివరించారు. బీఎల్ఓలు తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా ధృవీకరించి అవసరమైన పత్రాలను బీఎల్ఓ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అర్హులైన ఓటర్ల నుంచి ఫారం-6, ఫారం-8 దరఖాస్తులను అనెక్సర్-4 డిక్లరేషన్‌తో కలిసి స్వీకరించి ఎన్నికల వ్యవస్థలో నమోదు చేయాలని తెలిపారు. నో మ్యాపింగ్, అనామలీస్ కేటగిరీల కింద నోటీసులు అందుకున్న ఓటర్ల వివరాలను బీఎల్ఏలకు అందజేయాలని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు, విదేశాల్లో నివసిస్తున్న ఓటర్ల తరఫున కుటుంబ సభ్యులు అవసరమైన పత్రాలతో హాజరై విచారణ ప్రక్రియలో పాల్గొనవచ్చని వివరించారు.

"గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై దిశానిర్దేశం".. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఫారం-18 దరఖాస్తులను సెప్టెంబర్ 28 నుంచి నవంబర్ 6 వరకు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో సమర్పించవచ్చని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సాధారణ నివాసం ఉండి, నవంబర్ 1, 2026 నాటికి మూడేళ్ల క్రితమే డిగ్రీ లేదా సమాన అర్హత పొందిన భారతీయ పౌరులు నమోదు చేసుకోవాలని సూచించారు.సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అలాగే ఏఈఆర్ఓలు ఎంపీడీవో హరి ప్రియ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, డిటి అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా సేవా జ్యోతి కార్యక్రమానికి కుల్కచర్ల మండల కేంద్రం నుంచి బైక్ ర్యాలీ

**కుల్కచర్ల మండలం అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా కార్యక్రమాల్లో భాగంగా వికారాబాద్‌లో నిర్వహించిన 'సేవా జ్యోతి' కార్యక్రమానికి బైక్ ర్యాలీగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు ఈ ర్యాలీ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ బైక్ ర్యాలీ నిర్వహించి సేవా జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ బైక్ ర్యాలీలో జిల్లా నాయకులు గణపురం వెంకటయ్య దిశా కమిటీ సభ్యులు జానకిరామ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ ఎస్ టి మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మైపాల్ బంధ్యయ్య మోనాచారి సూర్యకాంతం చౌడపూర్ మండల అధ్యక్షులు



శ్రీనివాస్ ఉప సర్పంచ్ విజయ్ కుమార్ మైపాల్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ బీజేపీ సీనియర్ నాయకులు కర్ణయ్య మల్లేష్ వెంకటేష్ కొండ ఆంజనేయులు రాంపూర్ రామకృష్ణ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే కుల్కచర్ల, చౌడపూర్ మండలాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీగా వికారాబాద్‌కు తరలివెళ్లారు.

# వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఎనకతల శనీశ్వర ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు



**మోమిన్ పేట్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి )** మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఎనకతల గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శనీశ్వర స్వామి ఆలయానికి శనివారం అమావాస్య సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది.అమావాస్యను పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి, వేదపండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని నువ్వుల నూనెతో దీపాలు వెలిగించి, స్వామివారికి తైలాభిషేకం, నల్ల వస్త్రాలు, నువ్వులు సమర్పించారు. శనీశ్వర స్వామివారిని దర్శించుకుని తమ కుటుంబాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని భక్తులు ప్రార్థించారు. శనివారం అమావాస్య సందర్భంగా శనైశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకోవాలని ఆలయ నిర్వాహకులు సూచించారు. ఈ పవిత్ర రోజున శనీశ్వర స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే కష్టాలు తొలగి, కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు తాగునీరు, క్యూలైన్లు, ప్రసాదం వంటి ఏర్పాట్లు చేశారు.అమావాస్య రోజున ఆలయానికి వచ్చే భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు, అభిషేకాలు నిర్వహించుకుని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. భక్తులందరికీ శనీశ్వర స్వామివారి కృప, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. దేవాలయ కమిటీ

# పాపిరెడ్డి కాలనీ రైల్వే అండర్‌పాస్‌ను మళ్లీ ప్రజలకు అందుబాటులోకి

తీసుకొచ్చిన మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** వర్షపు నీరు, మట్టి, చెత్త పేరుకుపోవడంతో కొన్ని రోజులుగా మూసుకుపోయిన శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పాపిరెడ్డి కాలనీ రైల్వే అండర్‌పాస్‌ను రవి యాదవ్ బుధవారం మరోసారి తన సొంత ఖర్చులతో శుభ్రం చేయించి, నిలిచిన నీటిని తొలగించి ప్రజల రాకపోకలకు మార్గాన్ని పునరుద్ధరించారు.గత 3 ఏళ్లలో 12 సార్లు సొంత ఖర్చులతో ఈ అండర్‌పాస్‌ను శుభ్రం చేయించిన రవి యాదవ్,శాశ్వత పరిష్కారం కోసం 20 సార్లు ఫిర్యాదులు చేసినా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.మారబోయిన రవి యాదవ్ మరియు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు కలిసి రైల్వే అండర్‌పాస్ వంతెన మొత్తాన్ని శుభ్రం చేసి, ఆ రహదారిని తిరిగి తెరిచేలా చర్యలు చేపట్టారు. వేలాది మంది ఉద్యోగులు,విద్యార్థులు, కార్మికులకు కీలకమైన ఈ మార్గానికి సిఎంసి అధికారులు,స్థానిక ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం చూపాలని రవి యాదవ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద శంఖాలు పాల్గొన్నారు.

# 8 నుంచి హైదరాబాద్‌లో ఆర్చరీ ప్రీమియర్ లీగ్



**హైదరాబాద్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :** ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) సీజన్-2 అక్టోబర్ 8 నుంచి 18 వరకు నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరగనుందని ఏపీఎల్ డైరెక్టర్ అనిల్ కామినేని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ జోరిస్ పోలోస్ ఉమ్మాచెరిల్ తోకలసి ఆయన మాట్లాడుతూ ఏపీఎల్‌కు అంతర్జాతీయ ఆదరణ పెరుగుతోందని తెలిపారు. రాజ్‌పుతానా రాయల్స్, పృథ్వీరాజ్ యోధాస్, కాకతీయ నైట్స్, మైటీ మరాఠాస్, చేతో ఆర్చర్స్, చోళ చీఫ్స్ జట్లు తలపడనున్నాయని తెలిపారు. 48 మంది ఆర్చర్లు పాల్గొనే లీగ్ ఫైనల్ అక్టోబర్ 18న జరగనుందని తెలిపారు. ఏషియన్ గేమ్స్ స్వర్ణ విజేత చికితా తానిపర్తి, ఒలింపిక్ పతక విజేత కేసీ కాఫ్‌హోల్డ్ తోపాటు దీపికా కుమారి, ఓజస్ ప్రవీణ్ దేవ్‌తాలే, జ్యోతి సురేఖ వెన్నం, ధీరజ్ బొమ్మదేవర, అంకిత భకత్, అతాను దాస్, కుంకుమ మహోద్, అలెజాంద్రా వాలెన్సియా, నికో వీనర్, ఆండ్రియా బెసెరా బరిలోకి దిగనున్నారని తెలిపారు.

# ఉప్పల్ లో జివి మాల్ గ్రాండ్ ఓపెనింగ్

భాగ్యశ్రీ బోర్సే చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభం

శాంతినగర్‌లో సరికొత్త షాపింగ్ అనుభూతి.. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 7, ప్రజా జ్యోతి:** శాంతినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జివి మాల్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు జరిగిన ఈ కార్యక్రమానికి సినీ నటి భాగ్యశ్రీ బోర్సే ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి మాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా భాగ్యశ్రీ బోర్సే మాల్‌లోని వివిధ వ్యాపార విభాగాలను సందర్శించి, వినియోగదారుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు. నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికి, మాల్‌లో అందుబాటులో ఉండే షాపింగ్ సదుపాయాలను వివరించారు కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త షాపింగ్ కేంద్రం అందుబాటులోకి రావడం సంతోషకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ నిర్వాహకులు, వ్యాపార ప్రముఖులు, స్థానిక ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. భాగ్యశ్రీ బోర్సే హాజరుతో కార్యక్రమం సందడిగా సాగింది. శాంతినగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఒకే చోట విభిన్న షాపింగ్ సదుపాయాలను అందించడమే లక్ష్యంగా జివి మాల్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు చేయూత

గంజిపల్లి తాండలో సైకిళ్ల పంపిణీ చేసిన డాక్టర్ టి.రితిక్ రెడ్డి



**దోమ అక్టోబర్ 07 ( ప్రజాజ్యోతి ) :** పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ తనయుడు,యువ నాయకులు,టిఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టిఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దోమ మండలం గంజిపల్లి తాండలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.రితిక్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ టి.రితిక్ రెడ్డి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి,వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు.విద్యార్థులు రితిక్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్టీ సిద్ధాంతాలను నమ్మినోళ్లకు దక్కని ప్రాధాన్యత..!

**అసంతృప్తితో రగిలిపోతున్న కార్యకర్తలు**

**2017కు ముందున్న కాంగ్రెస్ కార్యకర్తల హామీ ఏమైంది!**

**అధికారంలోకి వచ్చామన్న ఆశలు అడియాసలేనా?**

**తాండూరు కాంగ్రెస్ కార్యకర్తల గుసగుసలు**

**తాండూరు ఆగస్టు 30, ప్రజా జ్యోతి :-** దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీ కష్టకాలంలో ఉన్న కూడ జెండా మోసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత లభించడం లేదనే అసంతృప్తి తాండూరు నియోజక వర్గంలోని కొందరు కాంగ్రెస్ కార్యకర్తల్లో వ్యక్తమవు తున్నట్లు తెలుస్తోంది. విజయానికి ఎంతో దగ్గరలో ఉండి కూడా ఓటమిపాలవుతున్న కాంగ్రెస్ పార్టీని ఎలాగైనా గెలిపించాలనే సంకల్పంతో కార్యకర్తలు పట్టు వీడని విక్రమార్కుల పనిచేశారు. తాండూరు అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకో వాలనే సంకల్పంతో గతంలో కార్యకర్తలు తీవ్రంగా శ్రమిం చామనే చర్చ జోరుగా సాగుతుంది. తాండూరు అసెంబ్లీ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో పాటు రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు రాజకీయంగా సంస్థాగతం గా తగిన గుర్తింపు లభిస్తుం దని ఆశించిన కార్యకర్తలకు భంగపాటే ఎదురైంది. కాంగ్రెస్ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో పలువురు పలుకుబడి ఉన్న నాయకులు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారికి ఇస్తున్న ప్రాధాన్యత ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేసిన తమకు లేదనే భావన కొందరు కార్యకర్తల్లో నెలకొన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కూడా కాంగ్రెస్‌ను వీడకుండా పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు వస్తాయని ఆశించిన కార్యకర్తల్లో నిరాశ మిగిలింది. ఇదే విషయం అప్పట్లో కార్యకర్తలు నుండి వచ్చిన తీవ్ర వ్యతిరేకతతో అధిష్టానం ఒక కఠినమైన నిర్ణయం తీసుకునే విధంగా ఆదేశాలు ఇచ్చింది. 2017కు ముందు కాంగ్రెస్ పార్టీలో జెండా మోసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్న హామీ ఏమైంది?

2017కు ముందు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను అధికారంలోకి వచ్చాక మీకు అవకాశాలు కల్పిస్తామని అప్పట్లో పలువురు నాయకులు హామీలు ఇచ్చారని కార్యకర్తలు గుర్తుచేస్తున్నారు. సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత లేకపోవడంతో తమలో నిరాశ పెరుగుతోందని కొందరు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతుంది.

పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేసిన వారిని పక్కనపెట్టి, ఎన్నికల సమయంలో లేదా ఆ తర్వాత పార్టీలో చేరిన వారికి ఎక్కువ ప్రాధాన్యత లభిస్తే భవిష్యత్తులో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గే ప్రమాదం ఉందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చామన్న ఆశలు అడియాసలేనా?

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తమ రాజకీయ భవిష్యత్తుకు మంచి రోజులు వస్తాయని అనుకున్న కార్యకర్తలకు నిరాశ మిగిల్చారనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం



పనిచేసిన కార్యకర్తలకు మంచి గుర్తింపు లభిస్తుందని ఆశించిన కార్యకర్తలు ప్రస్తుతం పరిస్థితులను గమనిస్తూ ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది. తమ సమస్యలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ సరైన స్పందన లభించడం లేదనే గుసగుసలు కార్యకర్తల్లో వినిపిస్తున్నాయి.

కార్యకర్తల అసంతృప్తిని పార్టీ అధిష్ఠానం గుర్తించి కార్యకర్తల్లో ధైర్యం నింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పార్టీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. పార్టీకి బలమైన పునాది కార్యకర్తలేననే నినాదం ఏమైందని ప్రశ్నిస్తున్నారు.

పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం అనే మాటలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే కార్యకర్తలకు తగిన గౌరవం, గుర్తింపు, బాధ్యతలు కల్పించాలని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తాండూరు కాంగ్రెస్‌లో కార్యకర్తల మధ్య వినిపిస్తున్న ఈ గుసగుసలు రానున్న రోజుల్లో ఎలాంటి రాజకీయ పరిణామాలకు దారితీస్తాయో వేచి చూడాల్సిందే.

# మదినగూడ మైహోమ్ జెవెల్‌లో అగ్నిప్రమాదం

**12వ బ్లాక్ 14వ అంతస్తులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు**

**అప్రమత్తమైన సిబ్బంది**

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ పరిధిలోని మైహోమ్ జెవెల్ అపార్ట్‌మెంట్‌లో బుధవారం సాయంత్రం అగ్నిప్రమాదం కలకలం రేపింది. మైహోమ్ జెవెల్‌లోని 12 వ బ్లాక్ 14వ అంతస్తులోని ఫ్లాట్ నెంబర్ 1409 లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడున్న నివాసితులు ఆందోళనకు గురయ్యారు. మంటలను గుర్తించిన వెంటనే అపార్ట్‌మెంట్ సిబ్బంది అప్రమత్తమై భవనంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పైప్‌లైన్ వ్యవస్థను వినియోగించారు. సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా అదుపులోకి వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో అక్కడికి చేరుకునే సమయానికి మంటలు దాదాపు పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని మియాపూర్ సీఐ జయరామ్ వెల్లడించారు. అయితే మంటలు ఏ కారణంగా చెలరేగాయి?




విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమా? ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే విషయాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిపారు. అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన అగ్నిమాపక వ్యవస్థను సకాలంలో వినియోగించడం వల్ల ప్రమాదం తీవ్రత పెరగకుండా నివారించారని తెలిపారు.

# వెలుగులోకి రాని ప్రతిభకు ఆలూరి వేదిక

**ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ 24వ వార్షికోత్సవంలో ఘనంగా అవార్డుల ప్రదానం**

**కళాకారులను గుర్తించి ప్రోత్సహిస్తున్న డాక్టర్ ఆలూరి విల్సన్ కృషి అభినందనీయం: డాక్టర్ రామకృష్ణ చంద్రమౌళి, డాక్టర్ సి.హెచ్. మాణిక్‌రావు**




**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక, సామాజిక పరిస్థితుల కారణంగా వెలుగులోకి రాలేకపోతున్న కళాకారులు, కవులు, గాయకులు, సామాజిక సేవకులను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడం అభినందనీయమని ప్రముఖులు పేర్కొన్నారు. కళా, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు డాక్టర్ ఆలూరి విల్సన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. హిమాయత్‌నగర్‌లోని శ్రీముఖ్ కాంప్లెక్స్ అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో బుధవారం ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ 24వ వార్షికోత్సవం సందర్భంగా అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ నిర్మాత, దర్శకుడు, నటుడు, కవి, రచయిత, జర్నలిస్టు, గాయకుడు డాక్టర్ ఆలూరి విల్సన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రైటర్, సీనియర్ పోయెట్ శోభన్‌బాబు, డాక్టర్ రామకృష్ణ చంద్రమౌళి, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) ఈసీ మెంబర్ (11 టైమ్స్) డాక్టర్ సి.హెచ్. మాణిక్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నిర్వాహకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ప్రతిభను వెలికితీసే వేదికగా...**

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. సమాజంలో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశాలు, ఆర్థిక సహకారం లేక అనేక మంది కళాకారులు తమ ప్రతిభను చాటుకోలేకపోతున్నారని తెలిపారు. అలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారికి వేదిక కల్పిస్తూ, సత్కరించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో డాక్టర్ ఆలూరి విల్సన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. కళాకారులు, కవులు, గాయకులు, సామాజిక సేవకులు, వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రతిభావంతులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారిని గౌరవించడం ద్వారా వారి సేవలకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.




**అంతర్జాతీయ రికార్డుల గుర్తింపులు... అవార్డుల ప్రదానం**

అనంతరం వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి పలు అంతర్జాతీయ స్థాయి బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపులు, అవార్డులు అందజేశారు. అవార్డు గ్రహీతలను శాలువాలతో ఘనంగా సత్కరించి సేవా పురస్కార పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ ప్లాటినం రికార్డ్స్, ఇంటర్నేషనల్ మైల్‌స్టోన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ బెస్ట్ పర్ఫార్మర్, లియోనార్డ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోగోలను ఆవిష్కరించారు.

**గానామృతంతో అలరించిన గాయనీ గాయకులు**

కార్యక్రమంలో గాయనీ గాయకులు నిర్వహించిన సినీ గాన విభావరి సభికులను విశేషంగా ఆకట్టుకుంది. తమ మధుర గానంతో కళాకారులు ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు, ప్రముఖులు డాక్టర్ ఆలూరి విల్సన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ ఆర్టిస్ట్ రమాకాంత్, డాక్టర్ డి. ప్రసన్న, డాక్టర్ ఎన్. ఇందిరా, డి. ధనుంజయ నాయుడు, డాక్టర్ కొరుప్రోలు హరినాథ్, పి. కృష్ణాది శేషు, శేషు మాంబ, షేక్ కాసింబి, అమీనా కళాందర్, సింగర్ తమన్నా, సింగర్ ఠాగూర్ సురేష్, సింగర్ ఉపేందర్ నాని, నూట్రు, నవీన్, శ్రీకాంత్, రమేష్, నాగేశ్వర్‌గౌడ్, వెంకటేశం, ఆంజనేయులు, జర్నలిస్ట్ రాపోలు లింగస్వామి, జర్నలిస్ట్ దార్ల. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నిరవధిక రిలే నిరాహార దీక్ష 641 రద్దు చేయాలని డిమాండ్ - 4వ రోజుకు చేరిన దీక్షలు




**నందిగామ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండలం సిద్దాపూర్ గ్రామంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరవధిక రిలే నిరాహార దీక్ష 4వ రోజుకు చేరింది. ప్రభుత్వం జారీ చేసిన +ూ నెం. 641 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (ాణవూ జీూజ) ఆధ్వర్యంలో ఈ దీక్షలు ప్రారంభమయ్యాయి. “గాలి, నీరు, నేలని కాపాడుకుందాం – ాూాఎజు ా×ణణూ్రాఖ=” అనే నినాదంతో గ్రామ యువకులు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు. “సిద్దాపూర్ ను కాపాడుదాం – మన భవిష్యత్తును కాపాడుదాం” అని వారు నినదిస్తున్నారు. డంపింగ్ యార్డ్ వల్ల తమ పంట పొలాలు, భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై, తమ జీవనం నాశనం అవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. +ూ 641 రద్దు అయ్యే వరకు తమ ప్రజాస్వామ్య పోరాటం కొనసాగుతుందని జీూజ నాయకులు స్పష్టం చేశారు. ఈ దీక్షా శిబిరంలో జీూజ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు

# ఎస్ఐఆర్ అక్రమాలపై.. ‘చలో లోక్‌భవన్’

**కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలి**

**చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు బుయ్యని శ్రీనివాస్‌గౌడ్**



**చేవెళ్ల, అక్టోబరు 07 (ప్రజా జ్యోతి):** ఓట్ల సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను నిరసిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో గురువారం ‘సేవ్ డెమోక్రసీ--చలో లోక్‌భవన్’ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుయ్యని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి నిరసన ప్రదర్శన ప్రారంభమై లోక్‌భవన్ (రాజ్‌భవన్) వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి, కోఆర్డినేటర్ సచిన్ సావంత్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, రాష్ట్రస్థాయి నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్, పీఏసీఎస్ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, మండల పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మైనారిటీ, ఎస్సీ, ఓబీసీ సెల్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

# భూ రీ-సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలి

**క్షేత్రస్థాయిలో రీ-సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ దీపక్ తివారి**





**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** భూ రీ-సర్వే పనులను పారదర్శకంగా, నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని అత్వెలి గ్రామం, నవాబ్‌పేట్ మండల పరిధిలోని ఎక్‌మామిడి గ్రామాల్లో సర్వే నంబర్లు 131, 470లో జరుగుతున్న భూ రీ-సర్వే పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులతో కలిసి ఫీల్డ్ విజిట్ నిర్వహించిన కలెక్టర్.. భూముల కొలతలు, హద్దుల నిర్ధారణ, రికార్డుల పరిశీలన, భూ వివరాల నమోదు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన భూ యజమానుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డుల్లో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రీ-సర్వే పనుల నాణ్యత విషయంలో రాజీపడకుండా, ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీ సర్వే మధుసూదన్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, సర్వేయర్ ఆనంద్, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI

# సమాచారం ఇవ్వని అధికారులకు నోటీసులు



**మేడ్చల్, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినా నాలుగేళ్లుగా సమాచారం ఇవ్వలేదన్న ఫిర్యాదుపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ విచారణకు ఆదేశించింది. మేడ్చల్‌కు చెందిన టి. రమేష్ గుప్తా 2022 నవంబర్, డిసెంబర్‌లలో మూడు దరఖాస్తులు చేశారు. సమాచారం అందకపోవడంతో సెక్షన్ 18(1) కింద కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ మూడు ఫిర్యాదులపై ఈ నెల 13న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సమాచార హక్కు భవన్‌లో విచారణ జరగనుంది. సంబంధిత అధికారులకు ఈ నెల 3న నోటీసులు జారీ చేసినట్లు రమేష్ గుప్తా తెలిపారు. నిబంధనల ప్రకారం జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# మధుకర్ జీ మార్గదర్శనంతో తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం

బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి

బుధవారం హైదరాబాద్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మధుకర్ జీని మర్యాదపూర్వకంగా కలిసిన కీర్తిరెడ్డి

క్షేత్రస్థాయిలో పార్టీలోబలోపేతంతోపాటు పలు కీలకాంశాలపై దిశానిర్దేశం చేసిన మధుకర్ జీ



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ సంఘటన మంత్రి మధుకర్ జీని మర్యాదపూర్వకంగా కలిశారు బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి. ఈ సందర్భంగా మధుకర్ జీని సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యక్రమాల నిర్వహణ,సంస్థాగత అంశాలు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం,కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై మధుకర్ జీతో ఆమె చర్చించారు. పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన సూచనలు , సలహాలను మధుకర్ జీ అందించారు. అనంతరం కీర్తిరెడ్డి మాట్లాడుతూ.....మధుకర్ జీ మార్గదర్శకత్వంలో తెలంగాణలో బిజెపి సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ,కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతామని చెప్పారు.అలాగే.. పార్టీ బలోపేతం కోసం మధుకర్ జీ అందించిన సూచనలు, సలహాలను పాటిస్తూ మరింత క్రమబద్ధంగా పనిచేస్తామని జూటూరు కీర్తిరెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజల అవసరమే లక్ష్యంగా... అభివృద్ధే ధ్యేయంగా ముందడుగు!

మహాలింగాపురం సర్పంచ్ మా చన్నగారి రాఘవేందర్ రెడ్డి



**శంకర్ పల్లి అక్టోబర్ 07(ప్రజా జ్యోతి)**శంకర్పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం పంచాయతీ పరిధిలో మహబూబ్ సుభాని దర్గా దగ్గర తాగునీటి ఇబ్బందులు కలగకుండా కొత్త బోరుమోటర్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకొని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నా వద్దకు తీసుకొస్తే పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంతో సమస్య తో ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.
ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మైనారిటీ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# సామల లక్ష్మీ నగర్ రోడ్లకు మహర్దశ.. సీసీ రోడ్ల నిర్మాణానికి కొలతలు



**అల్వాల్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)** సామల లక్ష్మీ నగర్ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా స్థానిక ప్రజల చిరకాల రోడ్ల సమస్య పరిష్కారం దిశగా మరో ముందడుగు పడింది. కాలనీలోని ఐదు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి అధికారులు కొలతలు తీసుకుని, అనంతరం ఎస్టిమేషన్ ప్రక్రియను ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో, మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ఐదు వీధులకు సీసీ రోడ్లు నిర్మించేందుకు కొలతలు తీసుకోవడంతో కాలనీ వాసుల్లో ఆనందం వ్యక్తమైంది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్య పరిష్కారానికి ప్రక్రియ ప్రారంభం కావడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రోడ్ల నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంపై కాలనీ వాసులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావుకు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం ఫాలోఅప్ చేస్తున్న తుడిమెళ్ల మల్లికార్జున్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం సి యాప్రల్ డివిజన్ ఇంజినీరింగ్ సెక్షన్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్, కాలనీ వ్యవస్థాపకులు గౌరినాథ్, ధర్మారావు, జి.కె. రావు, ఝా, రామాయణ్ సింగ్, రామదేవ్ సింగ్, డి.పి. సింగ్, అలాగే శ్రీనివాస్, శివరాజ్, అల్లి మల్లేష్, అబ్దుల్ సలాం, నారాయణ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, యాదగిరి యాదవ్, జావేద్, రత్నం, రాజశేఖర్, కవిత, కటీజా, శాంత, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే హెచ్-143 పరిగి మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్షుడిగా సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు నియామకం



**పరిగి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మండల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల అధ్యక్షుడిగా పి.సతీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఖైసర్, రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు ఎన్నికైనట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే తన ధ్యేయమని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, వృత్తిపరమైన అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. మండలంలోని జర్నలిస్టులందరినీ ఐక్యంగా తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శాలువాలతో సన్మానించిన యూనియన్ నాయకులు, జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పరిగి డివిజన్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు బాబయ్య, యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాము, ఆర్గనైజింగ్ కార్యదర్శి సురేష్, కార్యదర్శులు ముక్తార్, మీర్ యూసుఫ్ అలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక రుణాల రికవరీపై దృష్టి

రుణాలు మొత్తం ఒక కోటి 45 లక్షల రూపాయలు

రూ.80 లక్షలు వసూలు చేయాలని లక్ష్యం

50% రికవరీ చేయాలి

డిఆర్ అండ్ ఓఎస్డి

మనోజ్ కుమార్



**బషీరాబాద్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** బషీరాబాద్ మండలం నవాంద్గి సొసైటీ ద్వారా రైతులకు ఇచ్చిన దీర్ఘకాలిక రుణాల రికవరీపై అధికారులు దృష్టి సారించారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో డీఆర్ అండ్ ఓఎస్‌డీ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో నోటీసులు అందుకున్న రైతులతో సమావేశం నిర్వహించారు. నలుగురు రైతులతో మాట్లాడి రుణాలు వసూలు చేయడం జరిగిందని పేర్కొన్నారు.సొసైటీ పరిధిలో రూ ఒక కోటి 45 లక్షలు దీర్ఘకాలిక రుణాలు ఉండగా, వచ్చే జనవరి 31లోపు రూ.80 లక్షలు 50% వసూలు చేయాలని సీఈఓకు సూచించారు. రుణగ్రహీతల గ్రామాలకు సిబ్బంది బృందాలుగా వెళ్లి రుణాల చెల్లింపుపై మాట్లాడి రికవరీ చేపట్టాలని తెలిపారు. రుణాలు చెల్లించని పక్షంలో నిబంధనల ప్రకారం వారి బ్యాంకులో పెట్టినటువంటి పట్టా భూమిపై తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని రైతులకు వివరించాలని సూచించారు. రైతుల నుంచి దీర్ఘకాలిక రుణాలు రికవరీ చేయని సొసైటీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ బిఎల్ ఎన్ రెడ్డి సొసైటీ లక్ష్మీనారాయణపూర్ బ్యాంక్ మేనేజర్ మమత రికవరీ రాములు సీఈఓ వెంకటయ్య డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి నర్సింలు బాలకృష్ణ కాశిరెడ్డి హనుమంత్ రెడ్డి చంద్రశేఖర్ మధుసూదన్ సొసైటీ సిబ్బంది రాజశేఖర్ బందెప్ప ఫారుక్ నరేష్ నందు తుకారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కంకర వేసి వదిలేశారు.. బీటీ రోడ్డు ఏదీ?

ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు






**బషీరాబాద్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కంసాన్‌పల్లి బి--మైల్వార్ గ్రామం నుంచి కంసాన్‌పల్లి వరకు రహదారిపై కంకర వేసి బీటీ పనులు పూర్తి చేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు వెంటనే బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.

# జిల్లా డీఎంహెచ్‌ఓగా డాక్టర్ కె. కళ్యాణ్ చక్రవర్తి బాధ్యతలు

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డీఎంహెచ్‌ఓ స్వర్ణకుమారి..

ఆస్థానంలో డీఎంహెచ్‌ఓగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 7 ప్రజాజ్యోతి:** రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ కె. కళ్యాణ్ చక్రవర్తి నియమితులయ్యారు. ప్రస్తుతం జిల్లా క్షయ నివారణాధికారిగా (డీటీసీఓ) విధులు నిర్వహిస్తున్న ఆయనకు, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు డీఎంహెచ్‌ఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గత మూడు రోజుల క్రితం లంచం తీసుకుంటూ పట్టుబడిన డీఎంహెచ్‌ఓ స్వర్ణకుమారి స్థానంలో, రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి వెంటనే డీఎంహెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వైద్య సేవలు, ప్రజారోగ్య కార్యక్రమాలు, ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును ఆయన పర్యవేక్షించనున్నారు.

# పానాది రోడ్డుపై రాజకీయ రగడ!

సర్వేతో దారి.. రూ.10 లక్షలతో రోడ్డు పనులకు రైతుల సన్నాహాలు





**బషీరాబాద్, అక్టోబర్ 7, ప్రజాజ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో పానాదిరోడు పర్మిషన్ రోడ్డుపై రాజకీయ వివాదం నెలకొన్న సందర్భంగా బుధవారం రోజు హనుమాన్ దేవాలయం దగ్గర గ్రామ రైతులు గ్రామస్తులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశీంపూర్ మెయిన్ రోడ్డు నుంచి మరల కుంట బావి దగ్గర వరకు ఉన్న పాత పానాది రోడ్డుపై రాజకీయ వివాదం నెలకొంది. పక్క రైతులు రోడ్డును ఆక్రమించుకోవడంతో చాలాకాలంగా రాకపోకలకు ఇబ్బందులుఎదురవుతున్నాయని గ్రామ రైతులు తెలిపారు. రోడ్డుకు అధికారులతో సర్వే చేయించి, రూ.10 లక్షల నిధులతో పర్మిషన్ రోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అయితే కొందరు రాజకీయ నాయకులు పనులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు ఆరోపించారు. మట్టి తరలింపునకు మైనింగ్ అధికారుల అనుమతి తీసుకున్న అనంతరం రోడ్డు పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తి అయితే రైతులకు రాకపోకల ఇబ్బందులు తొలగుతాయని గ్రామస్తులు రైతులుతెలిపారు ఈకార్యక్రమంలో రాఘవేందర్ నర్సింలు ఎం వెంకటరెడ్డి లక్ష్మి కాంత్ రెడ్డి బీరప్ప విజయ్ పటేల్ కురువ బీరప్ప సాయిలు నారాయణ వెంకటప్ప గోపాల్ ఈసుబ్ కృష్ణారెడ్డి రాములు శ్రీనివాస్ సాయిలు మల్లప్ప నరేందర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం?

గ్రామ కార్యదర్శి మాట వినకుండా యధావిధిగా ఇంటి నిర్మాణం



**బషీరాబాద్, అక్టోబర్ 7, ప్రజాజ్యోతి:** బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో కొండంపల్లి శ్యామలమ్మ రాములు గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని గ్రామ పాలకవర్గం, గ్రామస్తులు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొంటూ, సంబంధిత గ్రామ కార్యదర్శి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న వారికి చెప్పిన వినకుండా యధావిధిగా ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. గతంలో మండల అధికారులకు తెలియజేయడం జరిగింది ఇట్టి విషయంపై అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.
అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాన్ని నిలిపివేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మండల అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

# మహిళా నాయకత్వంతో పార్టీ బలోపేతానికి కార్యాచరణ

డాక్టర్ మెతుకు ఆనంద్





**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా నిర్వహించేందుకు మహిళా నాయకత్వంతో కార్యాచరణ రూపొందించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. వికారాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లతో డాక్టర్ మెతుకు ఆనంద్ సమావేశమై పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై పోరాటం చేయడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలపై సమాలోచనలు జరిపారు. అలాగే ప్రతిపక్ష హోదాను బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా నిర్వహించే విధానాలపై నాయకురాళ్లతో చర్చించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్ల సూచనలు, అభిప్రాయాలను డాక్టర్ మెతుకు ఆనంద్ అడిగి తెలుసుకుని, వాటి ఆధారంగా రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచడంతో పాటు, ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేసేలా సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేసిన కెఎస్ఆర్



**దోమ అక్టోబర్ 07 ( ప్రజాజ్యోతి ) :** మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 30,000 రూపాయల విలువ చేసే వాటర్ ప్యూరిఫైయర్ ను కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు శరత్ కుమార్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మండల విద్యాధికారి వెంకట్,పాఠశాల ఉపాధ్యాయ బృందం,అమర్ నాథ్,పిఆర్పియు దోమ మండల అధ్యక్షులు కేశవులు,బీజేపీ మండల అధ్యక్షులు మల్లేశం,మల్లప్ప,మల్లయ్య, మొగులయ్య గౌడ్, చెన్న కిష్టయ్య, అంజిలయ్యా,తిరుమలేశ్, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం 515 మంది దాతలు



**సోమాజిగూడ,అక్టోబర్7(ప్రజాజ్యోతి)** : తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలిచేందుకు చేపట్టిన మానవతా కార్యక్రమంలో భాగంగా, రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. దీనికి అపూర్వ స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 515 మంది రక్తదానం చేశారు. క్రమం తప్పకుండా రక్తం అవసరమయ్యే చిన్నారులకు సకాలంలో రక్తమార్పిడి జరిగేలా చూడటంలో ఇది విలువైన తోడ్పాటునందించిందన్నారు. తలసేమియా అనేది తీవ్రమైన జన్యు రక్త సంబంధిత వ్యాధి. ఇది శరీరంలో తగినంత ఆరోగ్యకరమైన హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యే సామర్థ్యాన్ని దెబ్బతీసి, నిరంతర రక్తహీనతకు (అనీమియా) దారితీస్తుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు క్రమబద్ధంగా, సకాలంలో రక్త సరఫరా జరిగేలా చూడటమే ఈ శిబిరం ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ రక్తదాన శిబిరానికి టిఎస్ సిఎస్ అధ్యక్షుడు డా. చంద్రకాంత్ అగర్వాల్, టిఎస్ సిఎస్ సీఈఓ మరియు కార్యదర్శి డా. సుమన్ జైన్, టిఎస్ సిఎస్ సంయుక్త కార్యదర్శి అలీమ్ బేగ్, టిఎస్ సిఎస్ ఉపాధ్యక్షురాలు రత్నావళి కోటపల్లి కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని తలసేమియా సికిల్ సెల్ సెంటర్ ప్రస్తుతం సుమారు 4,800 మంది చిన్నారులకు చికిత్స అందిస్తోందన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న రోగులకు నిరంతరం, సకాలంలో రక్తం సరఫరా చేయడం ఇప్పటికీ పెద్ద సవాలుగా ఉందన్నారు. ఈ రక్తదాన కార్యక్రమం, ఆల్ ఇండియా పైగామ్ ఎ ఇన్సానియత్ ఫోరమ్ చేపడుతున్న వివిధ మానవతా మరియు సంక్షేమ కార్యక్రమాల్లో భాగం అని అన్నారు. ఇది దాదాపు ఐదేళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన రోగులకు ఎంతో అవసరమైన రక్తం అందించడమే కాకుండా, మానవత్వం, కరుణ, నిస్వార్థత, పరస్పర సహకారం వంటి విలువలను ప్రోత్సహించేందుకు కూడా ఫోరమ్ కృషి చేస్తోందన్నారు.

# ప్రారంభమైన హెచ్‌జీఏలో ఏఎం గ్రీన్ ఐజీపీఎల్ రెండో సీజన్

## మరిన్ని ఈవెంట్ల నిర్వహణకు భాగస్వామ్యం



**సోమాజిగూడ,అక్టోబర్7(ప్రజాజ్యోతి)** : తెలంగాణలో ప్రొఫెషనల్ గోల్ఫ్ క్రీడకు 'ఏఎం గ్రీన్ ఐజీపీఎల్ (ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్) రెండో సీజన్ హైదరాబాద్‌లో అడుగుపెట్టిందన్నారు. 'కృష్ణ ఇన్విటేషనల్ 2026' పేరిట ఈ నెల 10 వరకు హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ వేదికగా ఈ మెగా టోర్నమెంట్ జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 సీజన్ లోని మొత్తం 15 ఈవెంట్లలో ఇది 9వ టోర్నీ కాగా.. హైదరాబాద్ వేదికగా జరిగే రెండు ఐజీపీఎల్ లెగ్‌లలో ఇది మొదటిది. కృష్ణ పంజాబ్ రాప్టర్స్ జీసీ ఈ పోటీలకు ఆతిథ్యమిస్తోందన్నారు. రెండు కొత్త హోల్స్‌ను జతచేసి విస్తరించిన హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ ((హెచ్‌జీఏ) కోర్స్ ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి టోర్నీలకు వేదికగా మారిందన్నారు. ఇందులో మహిళలు, పురుషులు ఒకే టూర్‌లో పోటీపడటమే కాకుండా సమాన స్థాయిలో ప్రైజ్‌మనీ సంపాదించే అవకాశం లభిస్తుందన్నారు. ఏఎం గ్రీన్ ఐజీపీఎల్ సీఈఓ ఉత్తమ్ సింగ్ ముండీ మాట్లాడుతూ.. "2025లో 11 ఈవెంట్లతో ప్రారంభమైన ఐజీపీఎల్ టూర్.. దుబాయ్, శ్రీలంక, మారిషస్, దక్షిణాఫ్రికా, కాంగో వంటి దేశాల్లో అంతర్జాతీయ పోటీలు నిర్వహించింది. 2026 క్యాలెండర్‌లో ఈవెంట్ల సంఖ్యను 15కి పెంచాం ని అన్నారు. చిన్నారుల్లో గోల్ఫ్ పట్ల ఆసక్తి పెంచేందుకు హెచ్‌జీఏ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. గతంలో ఒక ప్రభుత్వ పాఠశాల నుంచి 30 మంది బాలికలను ఆహ్వానించి శిక్షణ ఇవ్వగా, వారిలో ఒకరు ప్రొఫెషనల్ గోల్ఫర్‌గా ఎదిగినట్లు భాస్కర్ రెడ్డి వెల్లడించారు. ఆసక్తి ఉన్న ఏ పాఠశాల విద్యార్థికైనా సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

# మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి భూసేకరణ అంశాలపై కలెక్టర్‌తో ఉప్పల్ ఎమ్మెల్యే భేటీ



**ఉప్పల్,అక్టోబర్ 7,(ప్రజాజ్యోతి):** మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పరిధిలో భూసేకరణ, ల్యాండ్ పూలింగ్, భూ యజమానులకు కల్పించాల్సిన ప్రయోజనాలు తదితర అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జి.ఓ, నంబర్ .240, ఎం ఏ ఢ యు డి (ప్లే.1) డిపార్ట్మెంట్, తేదీ 19-09-2026 ద్వారా మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ఏరియాలో ల్యాండ్ పూలింగ్ అమలుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. మూసీ ప్రాజెక్టు పరిధిలో పట్ట భూములు, బఫర్ ఏరియా, రివర్ బెడ్/ ఎఫ్ టి ఎల్ ప్రాంతాలు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు తదితర వివిధ రకాల భూములు ఉన్నందున, ఆయా భూ యజమానులు, రైతులు, బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పారదర్శకంగా అమలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రత్యేకంగా భూ యజమానులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు/డెవలప్ చేయగల భూమి కేటాయింపు, ల్యాండ్ పూలింగ్‌లో వాటా, పరిహారం, స్టాంప్ డ్యూటీ తదితర అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుని బాధితులకు స్పష్టత కల్పించాలని కోరారు.

1400 ఇవ్వాలని కోరారు

ప్రతాప సింగారం వద్ద 1750 ఇస్తున్నారు అని తెలిపారు

60:40 ప్రకారం ఇవ్వాలని కోరడం జరిగింది మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా భూ యజమానుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, న్యాయబద్ధంగా పారదర్శకంగా ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సల్ల వీరారెడ్డి, పంగా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ మంగమ్మ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**షాబాద్ అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి )** షాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో సర్పంచ్ మంగమ్మ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రంలో తిర్మలాపూర్ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిమ్మాన్నోళ్ల శ్రీరామ్ రెడ్డీ కాంగ్రెస్ నాయకులు ఎం బంధయ్య సుభాష్ రెడ్డి అనంత్ రెడ్డి అబ్దుల్ అబ్బాస్ మరియు వార్డ్ మెంబర్స్ రాములు శ్రీశైలం మాధవి మరియమ్మ రాములమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు

# హరిజన బస్తీపై ఎందుకీ నిర్లక్ష్యం..?

## కొత్త బస్తీలకు పోటాపోటీగా సీసీ రోడ్లు.. తాతల కాలం నుంచి ఉన్న బస్తీకి మాత్రం ఎదురుచూపులే!

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7(ప్రజా జ్యోతి )** నాయకులు, అధికారులకు కనిపించని గాజులరామారం హరిజన బస్తీ ప్రజల ఇబ్బందులు ఒకవైపు కొత్తగా ఏర్పడుతున్న బస్తీలు, కాలనీల్లో రోడ్ల నిర్మాణాలకు నాయకులు, అధికారులు పోటాపోటీగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తుంటే.. మరోవైపు దశాబ్దాలుగా నివసిస్తున్న గాజులరామారం హరిజన బస్తీ మాత్రం కనీస సీసీ రోడ్డుకు నోచుకోకపోవడం స్థానికులను ఆవేదనకు గురిచేస్తోంది. తాతల కాలం నుంచి ఈ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలు నేటికీ సరైన రహదారి సౌకర్యం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షం పడితే రహదారులు బురదమయంగా మారడం, నిత్య రాకపోకలకు ఇబ్బందులు ఎదురుకావడం, వృద్ధులు, చిన్నారులు, మహిళలు తీవ్ర అవస్థలు పడటం సాధారణంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. కొత్తగా ఏర్పడిన బస్తీల్లో రోడ్లు వేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుకు వస్తుండగా.. ఇక్కడి ప్రజల సమస్య మాత్రం ఎందుకు పరిష్కారం కావడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు కులం, వర్గం, ప్రాంతం అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి చేరాలని వారు కోరుతున్నారు. ఏళ్లుగా వినతులు.. అయినా పరిష్కారం ఎక్కడ? తమ బస్తీకి సీసీ రోడ్డు మంజూరు చేయాలని స్థానికులు పలుమార్లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వారు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో హామీలు వినిపించినా.. ఎన్నికలు ముగిసిన తర్వాత తమ బస్తీ సమస్య మళ్లీ పక్కకు వెళ్లిపోతోందని స్థానికుల ఆవేదన. "మా బస్తీ కూడా ఇదే నగరంలో ఉంది.. మాకు కనీస అవసరాలైన రోడు మా హక్కు... మాకు కూడా రోడ్డు అవసరమే" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇది రోడ్డు సమస్య మాత్రమే కాదు.. సమాన అభివృద్ధికి పరీక్ష ఒక ప్రాంతంలో కొత్త రోడ్లు వేయడం అభివృద్ధికి సూచిక అయితే, దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతానికి మౌలిక సదుపాయాలు కల్పించడం మరింత ముఖ్యమైన బాధ్యత. గాజులరామారం హరిజన బస్తీ విషయంలోనూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులను గుర్తించి సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

"నాయకులారా.. అధికారులారా.. మా బస్తీ వైపు కూడా ఒక్కసారి చూడండి. ప్రారంభోత్సవాల కోసం కాదు.. మా సమస్య పరిష్కారం కోసం రండి" అంటూ స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు,



అధికారులు స్పందించి గాజులరామారం హరిజన బస్తీలో సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటారా? లేక ఈ బస్తీ ప్రజల ఎదురుచూపులు ఇలాగే కొనసాగుతాయా? అనేది వేచి చూడాలి.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

## సిఐ సత్యనారాయణ

## జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు విస్తృత అవగాహన




**యాచారం, అక్టోబర్ 07 !(ప్రజాజ్యోతి)**: సైబర్ నేరాల పట్ల విద్యార్థులంతా అవగాహన కలిగి ఉండాలని సిఐ సత్యనారాయణ తెలిపారు. కుర్మిద్ద జడ్పీ హైస్కూల్లో గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేడు సైబర్ మోసాలు పెరిగిపోయాయని సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా ఆన్లైన్ మోసాలకు గురికా వద్దని చెప్పారు. ఫోన్ కాల్స్ ద్వారా బ్యాంకు ఖాతాలు, ఆధార్ నెంబర్లు, ఓటీపీలు అడుగుతారని ఈ క్రమంలో అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు నమ్మవద్దని చెప్పారు. సైబర్ మోసాలకు గురైతే 1930 హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా సైబర్ జాగృతి దివస్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు టీచర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఆప్యాయంగా మాట్లాడిన తీరు వక్రీకరించడం హేయం**

**పోలీసులకు ఫిర్యాదు అందజేసిన కాంగ్రెస్ శ్రేణులు**

**తప్పుడు ప్రచారాలు ఆరోపణలపై చర్యలు తీసుకోవాలి**




**యాచారం, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ విద్యార్థులు, మహిళలతో మాట్లాడిన దృశ్యాలను వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మోటే శ్రీశైలం, సీనియర్ నాయకులు బుధవారం గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మోటే శ్రీశైలం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు తీరును తెలుసుకునేందుకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బొంగ్లూర్ ఓఆర్ఆర్ వద్ద ఆర్టీసీ బస్సులో ప్రయాణించారని తెలిపారు. ప్రయాణ సమయంలో మహిళలు, విద్యార్థులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడిన దృశ్యాలను కొంతమంది వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కదులుతున్న బస్సులో చోటుచేసుకున్న కొన్ని దృశ్యాలను తీసుకుని బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనను ప్రచారం చేసిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్న సోషల్ మీడియా ఖాతాలను గుర్తించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ముత్యాల వెంకట్ రెడ్డి సర్పంచ్ కేశమోని రాజు, కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, దూస రమేష్ గుంగల్ ఉప సర్పంచ్ మచ్చ అనిల్ మాజీ ఎంపీటీసీ మాదవి మల్లేష్ ఉప్పల భాస్కర్, యాచారం గ్రామ అధ్యక్షుడు రాజిరెడ్డి , రెడ్డీ వెంకట్ రెడ్డి, బుచ్చయ్య, తక్కళ్ల పెల్లి గ్రామ అధ్యక్షుడు తులసి కుర్మిద్ద అధ్యక్షులు జోసెఫ్,శివ రెడ్డి , సాయి చరణ్ , అంజన్ , రాము, రమేష్ , కుమారచారి, మల్లేష్ , వెంకటేష్ తదితరులు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఏంసి వైచైర్మన్ శంకరప్ప, సొసైటీ డైరెక్టర్ బాలకృష్ణ




బషీరాబాద్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఏఎంసి వైస్ చైర్మన్ శంకరప్ప, సొసైటీ డైరెక్టర్ బాలకృష్ణ బుధవారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థులతో మాట్లాడి, వారి చదువు, వసతి సౌకర్యాలు మరియు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ముఖ్యంగా నీటి సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చారు. వసతి గృహంలో నీటి సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన ఏఎంసి చైర్మన్ శంకరప్ప,సొసైటీ డైరెక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ, నీటి సమస్యను త్వరలోనే ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగాతెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.